



19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

ఆదివారం 02-11-2025 పేజీలు: 17




# కాశీబుగ్గలో కన్నీటి శోకం!!

## విజయ వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట





వార్త మెయిన్ పేజీ.. లోపల పేజీ లో..

- శ్రీకాకుళం జిల్లాలో పెను విషాదం
- వెంకటేశ్వర ఆలయం తొక్కిసలాటలో పదిమంది మృతి
- మృతులలో 8 మంది మహిళలు, ఒక చిన్నారి
- ఆసుపత్రిలో క్షతగాత్రులు
- కొందరి పరిస్థితి విషమం
- నిర్వాహకుల నిర్లక్ష్యంపై ఆగ్రహం
- ఇవి ప్రభుత్వ హత్యలు అంటూ వైసీపీ మండిపాటు
- మొన్న సింహాచలం,నేడు కాశీ బొగ్గు లో మృత్యఘోసా..
- క్షతగాత్రులను పరామర్శించిన లోకేష్..
- మృతుల కుటుంబాలకు రూ.15 లక్షలు, క్షతగాత్రులకు రూ.3 లక్షల చొప్పున సాయం చేస్తామని ప్రకటించిన మంత్రి లోకేశ్

# బాబా ముసుగులో హత్య కేసు నిందితుడు..

3వ పేజీలో



- సీఐ యర్రం నాయుడు టీమ్ పై ఏసిపి,సీపీ ప్రశంసలు
- హిమాలయాలలో తలదాచుకున్న నిందితుడు యుగంధర్
- మాయ ముసుగులో బయట పడ్డ నిందితుడు బాగోతం
- సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని గుర్తించిన పోలీసులు
- అరెస్టు చేసిన టూటౌన్ పోలీసులు



# సమతా కళాశాల వద్ద ఉద్రిక్తత

- డిగ్రీ విద్యార్థి ఆత్మహత్యపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన
- రోడ్డు పై బైఠాయించి న్యాయం కోసం నిరసన

3 లో



# కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాస ఉత్సవ రాట



**విశాఖపట్నం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహించనున్న మార్గశిర మాస ఉత్సవ రాటను శనివారం వేశారు. ప్రతి ఏడాది కార్తీక మాస శుద్ధ ఏకాదశి పర్వదినాన ఉత్సవ రాటను వేయడం ఆనవాయితీగా వస్తుంది. ఉత్సవరాట వేసినప్పటినుంచి ఉత్సవ పనులు ప్రారంభిస్తారు.

(తరువాయి 3వ పేజీలో)

# అప్పన్న భూములు అన్యాక్రాంతం..!



6 లో

● ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ.. ● నిర్మాణదారుడు నుంచి బ్రోకర్లు లక్షల్లో దోపిడి ● లక్షల్లో ముడుపులు చెల్లిస్తేనే పనులకు గ్రీన్ సిగ్నల్ ● చూసి చూడనట్టుగావ్యవహరిస్తున్న దేవస్థానం ఈవో ●అవినీతి మత్తులో దేవస్థానం అధికారులు ●దేవస్థానం భూముల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు

# కాశీ బుగ్గలో కన్నీటి శోకం..!!

(ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కాశీబుగ్గలోని శ్రీ విజయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో తొమ్మది మంది భక్తులు మృతి చెందినట్లు తెలుస్తోంది.

వీరిలో తొమ్మిది మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఈ ఘటనలో పలువురికి తీవ్రగాయాలైనట్లు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఆలయాన్ని 2023 ఆగస్టులో ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తెచ్చారు. అప్పటి నుంచీ ఈ ఆలయాన్ని జంట పట్టణాల్లోని భక్తులు



తరలివస్తున్నారు. అయితే, ఈరోజు ఏకాదశి కావడం.. అందులోనూ శ్రీవారికి ప్రీతిపాత్రమైన శనివారం కావడంతో భక్తులు పోటెత్తారు. ఆలయ సామర్థ్యం దాదాపు 3 వేల మంది అయితే.. 25 వేల వరకు భక్తులు వచ్చినట్టు సమాచారం. క్యూలైన్‌లో భక్తులు విపరీతంగా ఉండడంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. దీనికి తోడు మెట్ల మార్గంలో ఉన్న రెయిలింగ్ ఊడిపడింది. దీంతో భక్తులు మెట్లపై ఒకరిపై ఒకరు పడ్డారు. ఇది ఒక ప్రైవేటు వ్యక్తి నిర్మించిన దేవస్థానం. పలాసలో స్థిరపడిన ఒడిశా రాజకుటుంబానికి చెందిన హరిముకుంద పండా ఈ ఆలయాన్ని నిర్మించారు. పలాస–కాశీబుగ్గ జంట పట్టణాల్లో కాశీబుగ్గ పెట్రోలు బంకు వెనుక ఉన్న పండా తోటల్లో సువిశాలమైన శ్రీ విజయ వేంకటేశ్వర స్వామి ఆలయం రూపుదిద్దుకుంది. హరిముకుంద పండా కుటుంబానికి కాశీబుగ్గలో సుమారు వందెకరాల భూమి ఉంది. ఈ 100 ఎకరాల్లో ఉండే పండాగారి కొబ్బరి తోటలకు సుదీర్ఘ చరిత్ర ఉంది. అయితే, 12 ఎకరాల 40 సెంట్ల విస్తీర్ణంలో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పండా నిర్మించారు. హరిముకుంద పండా పదేళ్ల క్రితం తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారట. గోవింద నామాన్ని జపిస్తూ గంటల తరబడి స్వామి దర్శనం కోసం క్యూ లైన్‌లో నిలబడి ఎదురు చూశారట. ఆనంద నిలయంలో కొలువైన ఆ దేవదేవుడిని కాసేపు అక్కడే నిలబడి కనులారా చూడొచ్చని ఆయన ఎంతో ఆశపడ్డారట. అయితే ఆ భాగ్యం దక్కనే లేదట. అక్కడ విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది ఆయన్ను పక్కకు నెట్టేశారట. తాను ఎనిమిది పదుల వృద్ధుడినని, అనారోగ్యంతో బాధపడుతున్నానని చెప్పినా వినిపించుకోలేదట. చివరకు నిరాశతో వెనుదిరిగి వెళ్లిపోయారట. తల్లితో తన అనుభవం పంచుకున్న సమయంలో ఒక ఆలయం నిర్మాణం ఆలోచన వచ్చిందట. వెంటనే శ్రీకాకుళం జిల్లా పలాస–కాశీబుగ్గ జంట పట్టణాల్లో కాశీబుగ్గ పెట్రోలు బంకు వెనుక ఉన్న పండా తోటల్లో సువిశాలమైన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాడు. తిరుమలలోని శ్రీవారి ఆలయం ఆనంద నిలయానికి ఏమాత్రం తీసిపోని విధంగా దీన్ని తీర్చిదిద్దాడు. ఈ ఆలయంలో శ్రీవారితో పాటు శ్రీదేవి, భూదేవి అమ్మవారి విగ్రహాలను ఏకశిలతో రూపొందించారు. నవగ్రహ దేవతలతో పాటు సకల దేవతామూర్తుల విగ్రహాలు ఇక్కడ కొలువుదీరాయి. ఆలయం బయట ఆంజనేయుడు, గరుత్మంతుడి భారీ విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. తిరుమల ఆలయం తరహాలో నిర్మాణాలు చేశారు. ఈ ఆలయానికి దాతలు ఎవరూ లేరు. హరిముకుంద పండానే తమ సొంత డబ్బులతో ఆలయాన్ని కట్టించారు. పూర్తిసేవా విధానంలో ఆలయం నిర్మించాడు. పేద కుటుంబాల వివాహాల కోసం ప్రత్యేక కల్యాణమండపం కూడా నిర్మించాడట. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు స్నానాలు చేయడానికి వీలుగా కోనేరు తవ్వించారట. అభిషేకాలు, ప్రత్యేక పూజల కోసం యాగస్థలి, భక్తులు వేచి ఉండేందుకు విశ్రాంతి మండపాలు నిర్మించారట. అయితే ఈ ఆలయంలో ఇంతటి విషాదం జరుగుతుందని ఎవరూ ఊహించలేదు.

### ఇలాంటి దుర్ఘటన ఊహించలేదు
### ఆలయ నిర్వహకుడు హరిముకుంద్ పండా

శ్రీకాకుళం జిల్లాలో కాశీబుగ్గలో జరిగిన ప్రమాదంపై ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్ పండా మీడియాతో మాట్లాడారు. ఇలాంటి దుర్ఘటన ఊహించలేదని అన్నారు. గుడి ఏర్పాటు చేసిన తర్వాత ఇంత జనం ఎప్పుడూ రాలేదని అంటున్నారు. ఇంత మంది వస్తారని తెలిసి ఉంటే కచ్చితంగా సరైన జాగ్రత్తలు తీసుకునే వాళ్లని పోలీసులకు, ప్రభుత్వానికి సమాచారం ఇచ్చే వాళ్లమని చెప్పారు. గతంలో జనం పెద్దగా రానందున ఈసారి అలానే ఉంటుందని అనుకున్నట్టు పేర్కొన్నారు. చాలా దురదృష్టకరమైన ఘటన జరిగిందని అన్నారు. ఆలయంలోనే ఉన్న హరిముకుంద్ పండాతో కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. అక్కడి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. పోలీసు పహారాలో ఆలయం ఆవరణలోనే హరిముకుంద్ పండా ఉన్నారు. ఆయనతో మంత్రి అచ్చెన్నాయుడు కూడా మాట్లాడారు.

### మృతుల వివరాలు..

ప్రభుత్వం విడుదల చేసిన జాబితా ప్రకారం ఈ ప్రమాదంలో మొత్తం 9 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో టెక్కలి మండలం,రామేశ్వరం గ్రామానికి చెందినఎదురి చినమ్మి , టెక్కలి మండలం, పిట్టలసారియా గ్రామానికి చెందిన రాపక విజయ, వజ్రపుకొత్తూరు మండలం, దుక్కవన్నిపేట గ్రామానికి చెందిన మురిపిణి నీలమ్మ, మండస మండలం, బెలుపటియా గ్రామానికి చెంది దువ్వు రాజేశ్వరి, నందిగాం మండలం, శివరాంపురం గ్రామానికి చెందినచిన్ని యసోదమ్మ,మండస మండలం) గుడ్డిభార గ్రామానికి చెందినరూప,సోంపేట మండలం, బెంకిలి గ్రామానికి చెందినలోట్ల నిఖిల్,పాలసా–కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందినదొక్కర అమ్ములమ్మ,మండస మండలం, బోయ వీధికి చెందినబోరా బృంద ఉన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన 15 మందిని పలాసా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించారు. వారిలో ముగ్గురి పరిస్థితి సీరియస్ గా ఉంది. 9 మంది భక్తుల పరిస్థితి నిలకడగా ఉంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో నందిగాం మండలం,రౌతుపురం ప్రాంతానికి చెందిన బేకే కలావతి, మందస మండలం, బెల్లుపటియా ప్రాంతానికి చెందిన రువ్వు కుమారిల పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. పది కుటుంబాలు తమ ప్రియమైన వారిని కోల్పోయిన ఈ విషాదం రాష్ట్రాన్ని కుదిపేసింది. కాశీబుగ్గలో చిన్న తిరుపతి ఆలయంలో జరిగిన ఈ ప్రమాదం మరలా భక్తుల భద్రతా చర్యలపై ప్రశ్నలు లేవనెత్తింది. అధికార యంత్రాంగం దర్యాప్తు ప్రారంభించింది.

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని..

ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలిసి వేచిందని అన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగారాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రెండు లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు 50 వేల పరిహారం ఇవ్వనన్నట్టు తెలిపారు.

### సమగ్ర విచారణ జరిపించాలి
### సీఎం చంద్రబాబు నాయుడు

శీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాటపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ దుర్ఘటనపై పూర్తి విచారణకు ఆదేశించారు. ఇలాంటి దుర్ఘటనలో జరగడం చాలా దురదృష్టకరమని అన్నారు. దీనికి కారణమైన వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. తర్వాత పూర్తి విచారణ చేపట్టాలని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి గ్రామంలో శనివారం పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం మాట్లాడుతూ మొన్న పెద్దఎత్తున తుపాను వచ్చినా ప్రాణాలు కాపాడాలని ప్రయత్నం చేసాం. ఇద్దరు చనిపోయారు. ఈరోజు ప్రైవేటు వ్యక్తి ఏర్పాటు చేసిన కాశీబుగ్గ వెంకటేశ్వర దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా తొక్కిసలాట జరిగి 9 మంది చనిపోయారు. చాలా బాధాకరం. ప్రాణాలు చాలా ముఖ్యం. మనం కూడా బాధ్యతగా ఉండాలి. అమాయకులు చనిపోయారు. చాలా బాధపడుతున్నాం. ఇందుకు కారణమైన వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేసి చర్యలు తీసుకుంటాం. చనిపోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారి ఆత్మ శాంతి కలగాలి. మనమందరం నిమిత్తమాత్రులం అని అన్నారు.

### సహాయక చర్యలు చేపట్టాలి
### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

కాశిబుగ్గ తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. 9 మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. ఈ ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను

క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశాం. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది' అని వెల్లడించారు.

### క్షతగాత్రులకు వైద్య సాయం అందించిన
### మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు..

ఈ ప్రమాదం నేపథ్యంలో ఘటన స్థలానికి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు వైద్య సాయం అందించారు. సమాచారం అందిన వెంటనే వైఎస్సార్‌సీపీ బృందం చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొంది. ఈ సందర్భంగా మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఓ ప్రకటనలో..'కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనలో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం ఎంతో విచారకరం. ఈ దుర్ఘటన తీవ్రంగా బాధించింది. మృతుల కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. భక్తుల ప్రాణనష్టానికి కారణమైన పరిస్థితులపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ తొక్కిసలాట' అని తెలిపారు.

### ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ ఘటన
### వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్

కాశీబుగ్గ ఘటన ప్రభుత్వ వైఫల్యమేనని.. భక్తుల మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై ఆయన స్పందిస్తూ.. చంద్రబాబు హిందూ ధర్మ వ్యతిరేకి.. ఆయన పాలనలోనే వరుసగా ఆలయాల్లో అపచారాలు జరుగుతున్నాయంటూ మండిపడ్డారు. "కాశీబుగ్గ ఘటన నుంచి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రైవేట్ ఆలయం అంటూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అనిత, ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆలయాల్లో ఎప్పుడూ లేని అపచారాలు జరుగుతున్నాయి. తిరుపతిలో ముక్కోటి ఏకాదశి రోజు ఆరుగురు చనిపోయారు. సింహాచలంలో ఏడుగురు చనిపోయారు. చంద్రబాబుకు హిందూ ఆలయాల మీద ఏనాడూ ప్రేమ లేదు. తన పబ్లిసిటీ కోసం తప్ప ఆలయాల కోసం చంద్రబాబు ఏమీ చేయలేదు. గోదావరి పుష్కరాలలో 29 మంది మృతికి కారణమయ్యారు. ఆలయాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్న ఆలోచనే వారికి లేదని అన్నారు.

### ప్రభుత్వమే బాధ్యత వహించాలి
### మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు,కృష్ణ చైతన్య



కాశీబుగ్గ తొక్కిసలాటలో అమాయకులైన భక్తులు ప్రాణాలు కోల్పోయారని, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు తో పాటు ధర్మాన కృష్ణ దాస్ కుమారుడు కృష్ణ చైతన్య మండిపడ్డారు. దైవ దర్శనానికి ఇంత పెద్ద సంఖ్యలో వస్తున్నారని తెలియదా?. ప్రతి ఏటా ఈరోజున ఎక్కువ సంఖ్యలో వస్తారు కదా?. ముందస్తు సమాచారం ఉన్నా పోలీసులు ఎందుకు భద్రత ఇవ్వలేదు?. ఇది పూర్తిగా పాలనా వైఫల్యమే. ఈ దుర్ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. గత అనుభవాలనుంచి ప్రభుత్వం పాఠాలు నేర్చుకోలేదు" ధర్మాన ప్రసాదరావు ,కృష్ణ చైతన్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పుర్తిగా ప్రభుత్వం వైఫల్యం అంటూ విమర్శలు గుప్పించారు.

### అసలేం జరిగిందంటే ?..

ఉదయం తొమ్మిది గంటల వరకు భక్తులు దాదాపు 20 మెట్లు ఎక్కి స్వామివారిని దర్శించుకొని తిరిగి కిందకు వచ్చే కార్యక్రమం సాఫీగానే జరిగింది. అయితే స్వామివారి దర్శనం అనంతరం తిరిగి వెళ్లేందుకు ఉద్దేశించిన మెట్లపై నుండి అనేక మంది తోసుకుంటూ రావడంతో ఇరుపక్కల నుంచి భక్తులు బయటకు వెళ్లడానికి అవకాశం లేకపోయింది. ఇదే సమయంలో మెట్ల పక్కన నిర్మించిన రెయిలింగ్ ఊడిపోవడంతో ఒక్కసారిగా మెట్ల పైన ఉన్న భక్తులు కిందనే ఉన్న భక్తులపై పడిపోయారు. దాంతో అనేకమంది ఊపిరాడక అలానే ఉండిపోయారు. సంఘటన జరిగిన ప్రాంతంలోనే ఏడుగురు ప్రాణాలు వదలగా 16 మందిని కాశీబుగ్గ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకు తరలించారు. ఆసుపత్రిలో మరో ఇద్దరు మహిళలతో పాటు తొమ్మిది సంవత్సరాల బాలుడు కూడా మృతి చెందాడు. దీంతో మొత్తం పదిమంది చనిపోయారు. ఒక్కసారిగా అనుకోని విధంగా జరిగిన ఈ సంఘటన అక్కడ ఉన్న భక్తులను షాక్ గురిచేసింది. చనిపోయిన వారిని చూసిన బంధువులు, గాయపడినవారి ఆర్తనాదాలతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా భయానకంగా మారింది. ఈ సంఘటనతో భయపడిన భక్తులు,

అదే విధంగా ఊపిరాడక ఇబ్బంది పడుతున్న వారు చేస్తున్న ఆర్తనాదాలు అరుపులతో ఆ ప్రాంగణం అంతా మృత్యుఘోష వినిపించినట్లయింది.

### కాశీబుగ్గ బాధితులకు ఆర్థిక సాయం ప్రకటించిన మంత్రి లోకేశ్..

కాశీబుగ్గలో విజయ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున సాయం అందిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. క్షతగాత్రులకు రూ.3 లక్షల చొప్పున సాయం చేస్తామని ప్రకటించారు. కాశీబుగ్గలోని ఘటనా స్థలితో పాటు, పలాస ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు.

# బాబా ముసుగులో హత్య కేసు నిందితుడు

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

నేరం చేసి పోలీసుల నుంచి తప్పించుకోవాలని అనుకోవడం ఎవరి తరం కాదు. ఎప్పటికైనా వాళ్లు చట్టానికి దొరకాల్సిందే. శిక్ష అనుభవించాల్సిందే. ఒక హత్య కేసులో నిందితుడు అలాగే ఆలోచించి తన వేషం, భాష మార్చి, వేరే ప్రాంతాలకు వెళ్లి తల దాచుకొని పోలీసుల నుంచి తప్పించుకున్నానని భావించాడు. కానీ పోలీసులైతే వదలరు కదా. అలాంటి నిందితులు ఎక్కడున్నా సరే వెతికి పట్టి మరి అరెస్టు చేస్తారు. అటువంటి నిందితుని విశాఖ టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్న అరెస్టు చేయడం జరిగింది. 2021 లో ఒక హత్య కేసు నిందితుడు యుగంధర్ ను అప్పట్లోనే టూటౌన్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. రౌడీషీట్ తెరిచిన తరువాత కోర్టుకు గైర్హాజరు అయి, అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. పోలీసుల నిరంతర నిఘా, సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో నిందితుడు హిమాలయాలలో ఉన్నట్టు గుర్తించారు. వేషంతో పాటు పేరును కూడా మార్చుకొని భైరవ స్వామి గా నిందితుడు యుగంధర్ "అవతారం" ఎత్తినట్లు గ్రహించారు. బాబా ముసుగులో హంతకుడు కొత్త అవతారం ఎత్తడం గమనించిన టూటౌన్ పోలీసులు ఎట్టకేలకు మళ్ళీ అతనిని కస్టడీలోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తులో చాక చక్యంగా వ్యవహరించిన సీఐ ఎర్రం నాయుడు, ఎస్ఐ లు సతీష్, మన్మధరావును పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాక్చి, ఏసీపీ లక్ష్మణ మూర్తి అభినందించారు.

# సమతా కళాశాల వద్ద ఉద్రిక్తత

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

లైంగివేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న డిగ్రీ విద్యార్థి సాయితేజ ఎంవీపీ సమతా కళాశాలలో డిగ్రీ తృతీయ తరగతి చదువుతున్నాడు. కళాశాల అధ్యాపకురాలి వేధింపులు కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని విద్యార్థి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. న్యాయం జరిగే వరకు కళాశాల ప్రాంగణం నుంచి కదిలేది లేదని తోటి విద్యార్థులు ఆందోళన చేపట్టారు. పోలీసులు హెచ్చరికలు చేస్తున్నా పట్టించుకోకుండా గేట్లు తోసుకుంటూ సాయితేజ కుటుంబ సభ్యులు, విద్యార్థులు ముందుకెళ్లడంతో.. ఆందోళనకారులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పే వరకు కళాశాల వద్ద నుంచి కదిలేది లేదని ఎంవీపీ సర్కిల్ రహదారిపై విద్యార్థులు,తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించారు. దీనితో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు నచ్చజెప్పడం తో పరిస్థితులు అనుకూలంగా మారాయి. ఆత్మహత్య పై సమగ్ర దర్యాప్తు చేసి బాధిత కుటుంబాన్ని కి న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన సద్దుమణిగింది.

## కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన పై మాజీ మంత్రి దిగ్భ్రాంతి



**తగరపువలస, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది మృతి చెందడం పై మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటన హృదయాన్ని కలిచివేసిందన్నారు, ముందుగా తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు.

## ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ సీఐ గా శంకర నారాయణ బాధ్యతలు స్వీకరణ



**గోపాలపట్నం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వి. శంకర నారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సైలు , రామకృష్ణ, ప్రసాద్, ఏఎస్ఐ రవిచంద్ర ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి సీఐని మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 2009 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన ఈయన గాజువాక దువ్వాడ, శాంతి భద్రతల విభాగం, కంచరపాలెం ట్రాఫిక్ లో విధులు నిర్వహించారు. 2023లో సిఐ గా పదోన్నతి పొందారు. సిఐ గా కోర్టు మానిటరింగ్, సి సి ఎస్ శ్రీ లో విధులు నిర్వహించి సాధారణ బదిలీల్లో భాగంగా ఎయిర్పోర్ట్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు శాంతిభద్రతల సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఇక్కడ విధులు నిర్వర్తించిన ఉమామహేశ్వరరావు సిటీ వీఆర్ 3 కి బదిలీ అయ్యారు. ఈసందర్భంగా సీఐ శంకర నారాయణ మాట్లాడుతూ పెండింగ్ కేసులు, శాంతి భద్రతల పరిరక్షణకు, స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్టేషన్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాన్ని గుర్తించి బ్లూ కోర్ట్స్ డి కోర్ట్స్ ఏర్పాటుచేసి నిఘా ఉంచుతామని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు.

# పర్యాటక ప్రాంతాల సుందరీకరణ పనులు పరిశీలన



**విశాఖ సిటీ, నవంబర్ 01, మేజర్‌న్యూస్:** నగరంలో పార్కులను, పర్యాటక ప్రాంతాలను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో జరిగే ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సుకు నగరంలో ఉన్న పార్కులు, పర్యాటక ప్రాంతాల సుందరీకరణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సదస్సుకు దేశ, విదేశాల నుంచి ప్రముఖులు రానున్నందున రాష్ట్ర ప్రభుత్వం నగరాన్ని అత్యంత అందంగా తీర్చి దిద్దాలని ఆదేశాలు ఉన్నాయి. సదస్సుకు వచ్చే ప్రముఖులు పర్యాటక ప్రదేశాలను వీక్షించే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గాలా డిన్నర్ ఏర్పాటుకు తగిన ప్రదేశాన్ని గుర్తించడానికి శనివారం ఆయన వివిధ పార్కులను సందర్శించారు. ఉడా పార్కు, ఎంజీఎం పార్కు, సీ-హారియర్స్, టీయూ-142, సబ్ మెరైన్, తెన్నేటి పార్కులను పరిశీలించారు. గాలా డిన్నర్ ఏర్పాటుకు అనుకూలంగా పరిస్థితులపై అధికారులతో చర్చించారు. పార్కింగ్ వసతి, భోజనం చేయడానికి, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అనువుగా ఉండే ప్రాంతాలను ఆయన సునిశితంగా పరిశీలించారు. అవసరమైన మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని, మరమ్మతులు చేయించాలని, మొక్కలను నాటాలని, ఇతర సుందరీకరణ పనులను చేయాలని అధికారులకు చెప్పారు. ఆయన వెంట వీఎంఆర్డీఏ సీఈ వినయ్ కుమార్, ఎస్ఈ భవానీ శంకర్, సెక్రటరీ మురళీకృష్ణ, డీఎఫ్వో శివాణి ఇతర అధికారులు ఉన్నారు.

## పింఛన్లను పంపిణీ చేసిన నగర మేయర్



**విశాఖపట్నం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతోనే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు ఆర్థిక భరోసా కలుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన 8వ జోన్ 98 వార్డు పరిధిలో అప్పన్నపాలెం ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలతో పాటు దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న వారికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కనీస అవసరాలు తీర్చుకోలేని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు చంద్రబాబు అండగా ఉంటూ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతినెల 1వ తేదీన అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందిస్తున్నారని తెలిపారు. 98వ వార్డులో అప్పన్నపాలెం లోని పలువురికి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను అందించడం జరిగిందని తెలిపారు. సామాజిక పింఛన్ల పెంపు అనేది తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛను ఇవ్వడం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ జోన్ జోన్ల కమిషనర్ హెచ్ విజయ శంకర్, వార్డ్ కార్పొరేటర్ పీ.వీ. నరసింహం, జివిఎంసి ఏపిడి చిరంజీవి, వార్డ్ సచివాలయం వెల్ఫేర్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన మేయర్



**విశాఖపట్నం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** విశాఖ వేదికగా నవంబర్ 14, 15 తేదీలలో నిర్వహించే సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రధాన వేదిక కు విచ్చేయు అతిథిలకు, ప్రతినిధులకు అవసరమయ్యే మౌలిక వసతుల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సిఐఐ భాగస్వామ్య సదస్సు కొరకు ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ లోని ఏర్పాటులను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ దేశ విదేశాల నుండి సుమారు 3000 మంది ప్రతినిధులు, అతిథులు విశాఖ నగరంలో ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ లో జరుగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు విచ్చేయనున్నందున వారికి అవసరమయ్యే మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జీవీఎంసీ ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్లో చేయవలసిన గ్రౌండ్ లెవెలింగ్, విఐపి ల పార్కింగ్ ప్రాంతం, సదస్సు జరిగే ప్రాంగణంలో అంతర్గత రోడ్డు మొదలైనవి మ్యాప్ ద్వారా పరిశీలించి పనులు ఎప్పటికీ పూర్తి అవుతాయని జీవీఎంసీ అధికారులను, సిఐఐ ప్రతినిధులను ఆరా తీశారు. సదస్సు జరిగే ప్రాంతంలో మొక్కలతో ఆకర్షణీయంగా సుందరీకరణ పనులు పూర్తి చేయాలని డిడిహెచ్ దామోదరరావును ఆదేశించారు. ప్రతినిధులు కు అవసరమయ్యే తాగునీరు సమృద్ధిగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీర్లు శాంతిరాజు, శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర రావు ఏపీ అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాస ఉత్సవ రాట

(మొదటి పేజీ తరువాయి)

అయితే శనివారం కార్తీక శుద్ధ ఏకాదశి కావడంతో అమ్మవారి దేవస్థానంలో మార్గశిర మాస ఉత్సవ పందిరి రాటను వేశారు. అలాగే ఆలయ సాంప్రదాయాల ప్రకారం ముత్తైదువులకు వాయనం అందజేశారు. కార్యక్రమానికి విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.




## పట్టణంలో పింఛన్లను పంపిణీ చేసిన కలెక్టర్

**విజయనగరం కార్పొరేషన్, నవంబరు 1, మేజర్‌న్యూస్:** నగరంలో 49వ డివిజన్‌లోని కంటోన్మెంట్‌లో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. మంచానికే పరిమితమైన దివ్యాంగురాలు వారణాసి పద్మావతి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేశారు. అనంతరం మరికొందరు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పించన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ పల్లి నల్లనయ్య, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## నేడు స్వేచ్ఛ నా సందేశం పుస్తకావిష్కరణ సభ

**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** డాక్టర్ జి.వి.ఎస్ జైపాల్ రావు కవిత్వం స్వేచ్ఛ నా సందేశం పుస్తక ఆవిష్కరణ విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో త ఆదివారం ఉదయం 10 గంటలకు అభ్యుదయ రచయితల సంఘం, విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో అరసం అధ్యక్షుడు జిఎస్ చలం, కార్యదర్శి రత్నాల బాలకృష్ణ తెలిపారు. సుప్రసిద్ధ కవి విమర్శకులు, విమల సాహితి అధ్యక్షులు జెల్ది విద్యాధర్ పుస్తకావిష్కరణ గావిస్తారు. అతిథులుగా విచ్చేస్తున్న ప్రముఖ కవి, విమర్శకులు బిక్కి కృష్ణ, గంటేడ గౌరు నాయుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కందుల సురేఖ సభలో ప్రసంగిస్తారు. కవి, విమర్శకులు సుంకర గోపాలయ్య పుస్తకాన్ని ఆమూలాగ్రం సమీక్ష గావిస్తారు. చీకటి దివాకర్, ఎం రమా గీతాదేవి, పాయల మురళీకృష్ణ పుస్తకానికి ఆప్త వాక్యాన్ని అందిస్తారు. సామాజిక స్పృహ, చైతన్యంతో కూడిన ఈ కవితా సంపుటికి సాహిత్య అభిమానులు, కవులు, రచయితలు, సామాజిక చైతన్య శీలురు అందరూ తప్పక విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




## బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ

**- కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి**

**పూసపాటిరేగ, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** తుఫాన్ ప్రభావిత ప్రాంతమైన కోనాడ మత్స్యకార గ్రామంలో ప్రభుత్వం ఉచితంగా కేటాయించిన బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి శనివారం లాంఛనంగా ప్రారంభించారు. నిత్యవసర సరుకుల కేటాయింపులో కొంతమందిని ఎంపిక చేసి పక్షపాతంగా వ్యవహరించారు అంటూ శుక్రవారం ప్రారంభించాల్సిన నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానికులు పంపిణీ కార్యక్రమాన్ని జరక్కుండా ఎమ్మెల్యేకు అడ్డు తగలడంతో కార్యక్రమాన్ని ప్రారంభించకుండానే వెనితిరి గారు. తాజాగా శుక్రవారం ఈ కార్యక్రమాన్ని మరోసారి ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు నిత్యవసర వస్తువులు అందించే విధంగా చర్యలు చేపట్టారు. మత్స కార్లు తుఫాన్ సమయంలో తుఫాన్ సమయంలో చేపల వేటకు వెళ్లకుండా ఉపాధి కోల్పోవడంతో వారికి ఎన్ డి ఏ ప్రభుత్వ తరపున ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం చొప్పున, అదేవిధంగా నిత్యవసర వస్తువులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి స్పష్టం చేశారు. ప్రభుత్వం విపత్తుల సమయంలో ఇటువంటి సాహసోపేతమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రం ముందంజలో ఉన్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమణ, ఎంపీడీవో రాధిక, జనసేన నాయకులు జలపారి శివ, కోట్ల రఘు, ఏఎంసీ ఉపాధ్యక్షురాలు దుర్గ, పలువురు జనసైనికులు పాల్గొన్నారు.



# శభాష్ బంగార్రాజు.. రుణపడి ఉంటాం..

**- మత్స్యకారులకు ఇచ్చిన మాట నెరవేర్పు**

**- కలెక్టర్ సహకారం మరువలేనిది**

**- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కర్రోతు బంగార్రాజు**

**భోగాపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలోని తీర ప్రాంత మండలాలైన పూసపాటిరేగ, భోగాపురం గ్రామాలలో నివాసముంటున్న మత్స్యకారులకు అందజేసే జీవనభృతిలో ఇచ్చిన మాట ప్రకారం బంగార్రాజు చేసిన కృషి ఫలించడం అభినందనీయం. వేటకు వెళ్లలేక జీవనోపాధిని జీవనోపాధిని కోల్పోయిన వారితో పాటు, మత్స్య సంపద విక్రయించే చిరు వ్యాపారులకు కూడా భృతి అందడంపై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం భోగాపురం మండలం చేపలకంచెరు గ్రామంలో మత్స్యకారులకు బియ్యంతో పాటు, ఐదు సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాలు అందరికి ఈ రేషన్ ఇవ్వడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మత్స్యశాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడుకి, జిల్లా కలెక్టర్ రామసుందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హుద్ హుద్, తిత్లి తుఫాన్ సమయంలో ఆయా గ్రామాల్లోని ప్రతి ఒక్క మత్స్యకారులకు రేషన్ బియ్యం, నిత్యావసర సరుకులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే నని, ప్రస్తుతం వచ్చినటు వంటి ఈ తుఫాన్ సహాయం కూడా ఆయా గ్రామాల్లోని ప్రతి ఒక్క మత్స్యకారుని రేషన్ కార్డుకు ఇవ్వాల్సిందిగా విజయనగరం జిల్లా కలెక్టర్ గారిని ఆయా గ్రామాలకు చెందిన మత్స్యకారులను వెంట తీసుకొని వెళ్లి వారి సమస్య పరిష్కరించాలని కోరారు. చెప్పిన రెండు గంటల్లోనే ప్రభుత్వం స్పందించి మత్సకారులకు అందరికి ఇవ్వాలని ఆదేశాలివ్వడంతో ఇక్కడ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. మత్సకారులపై చంద్రబాబుకి ఉండే అభిమానానికి ఇదొక నిదర్శనం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నీలాపు అప్పల రామిరెడ్డి, తాసిల్దార్ రవణమ్మ, సిఎస్డిటి లు మురళి సత్యనారాయణ వీఆర్వో నాయుడు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# తండ్రిని తల నరికి హత్య చేసిన కుమారుడు

**- గొల్లాది గ్రామంలో హృదయ విదారక ఘటన**

**బాడంగి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** బాడంగి మండలంలోని గొల్లాది గ్రామంలో చోటుచేసుకున్న దారుణ ఘటన స్థానికులను షాక్‌కు గురిచేసింది. తండ్రిని స్వయంగా కుమారుడు హత్య చేసిన ఈ ఘటన గ్రామంలో విషాద వాతావరణాన్ని నెలకొల్పింది.పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మామిడి సత్యం (62) అనే వ్యక్తిని అతని చిన్న కుమారుడు మామిడి రాము (సుమారు 35 సంవత్సరాలు) శనివారం మధ్యాహ్నం సుమారు నాలుగు గంటల సమయంలో కత్తితో దాడి చేసి దారుణంగా హత్య చేశాడు. దాడి తీవ్రత కారణంగా సత్యం తల శరీరానికి వేరైపోయింది. అనంతరం రాము తండ్రి తలను గమేన్లో పెట్టుకుని గ్రామంలో తిరిగినట్లు సమాచారం ?.ఈ సంఘటనకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. మద్యం మత్తులో ఉన్న రాము ఈ చర్యకు పాల్పడ్డాడా? పింఛన్ డబ్బుల విషయంలో తండ్రి-కుమారుడి మధ్య వాగ్వాదం జరిగిందా? ఇంకేమైనా కారణం ఉందా ఇప్పటికే సుమారుగా రెండేళ్ల క్రితం నుంచి మృతుడు పక్షవాతంతో మంచం పట్టి ఉన్నాడనిస్థానికులుతెలుపుతున్నారు సంఘటన సమయంలో మృతుడి భార్య, చిన్న కోడలు ఇంట్లో లేరు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు, చిన్న కుమారుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని వారు రజకుల కులం వారు అని ఎస్సై జె. తారకేశ్వరరావు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్ ఐ తెలిపారు.ఈ హృదయ విదారక ఘటనతో గొల్లాది గ్రామంలో తీవ్ర ఆందోళన, భయభ్రాంతి వాతావరణం నెలకొంది.





## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి పాలన

**- నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి**

**- ప్రజలతో మన ఎమ్మెల్యే కార్యక్రమానికి మంచి స్పందన**

**నెల్లిమర్ల, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి పాలన సాగుతుందని, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని అలుగోలు గ్రామంలో శనివారం ప్రజలతో మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వార్డుల్లో పర్యటించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజా సంక్షేమం ద్యేయంగా సిఎం, డిప్యూటీ సిఎం పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికే చాలావరకు అమలు చెయ్యడం జరిగిందని చెప్పారు. నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను నేరుగా తనకు చెప్పుకోవచ్చునని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. దీనికి ముందు గ్రామంలో కొంతమంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, యడ్ల గోవిందరావు, అంబల్ల అప్పలనాయుడు, కరుమజ్జి గోవింద్, పతివాడ అచ్చినాయుడు తదితరులు పాల్గొన్నారు.



## బొత్సవానివలసలో కాలువ గట్టు పరిశీలించిన ఎమ్మెల్యే బేబీ నాయన

**బాడంగి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** ముంధా తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాల వలన బొత్సవానివలస గ్రామం వద్ద మల్లీ నాయుడు చెరువుకాలువ గట్టు కోతకు గురైన ప్రాంతాన్ని శనివారం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీనాయన) పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి, వర్షం తగ్గిన వెంటనే అక్కడ రిటర్నింగ్ వాల్ నిర్మించాలని సూచించారు. భవిష్యత్‌లో అధిక వర్షాలు వచ్చినా గ్రామ ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన చర్యలు త్వరగా తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ, పిఎసిఎస్ చైర్మెన్ మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు ఎల్ సత్యంటీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాశీబుగ్గ విషాదం.. మృతుల వివరాలివే

శ్రీకాకుళం, నవంబర్ 1, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లాలోని పలాస–కాశీబుగ్గ ప్రాంతంలో చోటుచేసుకున్న ఘోర తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన 9 మంది భక్తుల వివరాలు అధికారికంగా వెలువడ్డాయి. కార్తీక ఏకాదశి సందర్భంగా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తడంతో ఈ పెను విషాదం చోటుచేసుకుంది. మృతి చెందిన వారిలో మెజారిటీ మహిళలు కాగా, ఒక 13 ఏళ్ల బాలుడు కూడా ఉండటం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన సమాచారం తెలిసిన వెంటనే మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష తదితరులు పలాస చేరుకుని సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందేలా చూశారు.



**– మృతిచెందిన భక్తుల వివరాలు**

కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన వారి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:

- ఏదూరి చిన్నమ్మి (50 సం.), రామేశ్వరం గ్రామం, టెక్కలి మండలం.
- రాపాక విజయ (48 సం.), పిట్టలసారి గ్రామం, టెక్కలి మండలం.
- మురిపింటి నీలమ్మ (60 సం.), దుక్కవానిపేట పల్లెపూరు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం.
- దువ్వు రాజేశ్వరి (60 సం.), బేలుపటియ గ్రామం, మందస మండలం.
- చిన్ని యశోదమ్మ (56 సం.), శివరాంపురం గ్రామం, నందిగాం మండలం.
- రూపా (వయసు వివరాలు అందుబాటులో లేవు), గుడ్డిభద్ర గ్రామం, మందస మండలం.
- లొట్ల నిఖిల్ (13 సం.), బెంకిలి గ్రామం, సోంపేట మండలం.
- డొక్కర అమ్మడమ్మ (వయసు వివరాలు అందుబాటులో లేవు), పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ.
- బోర బృందావతి (62 సం.), మందస గ్రామం, మందస మండలం

**: క్షతగాత్రులు.. శ్రీకాకుళం ఆస్పత్రికి రిఫర్**

తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు భక్తులను మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళంలోని జేమ్స్ ఆసుపత్రికి తరలించారు. వారి వివరాలు:

- బాకి కళావతి (50 సం.), రౌతు పురం గ్రామం, నందిగాం మండలం.
- దువ్వు కుమారి (25 సం.), బేలుపటియ గ్రామం, మందస మండలం.

# ఇండోసోల్ కోసం గిరిజనులు బలి చేస్తారా!

**– థర్మల్ ప్లాంట్ పై జిల్లా మంత్రి,**
**– స్థానిక ఎం.ఎల్.ఏ ప్రజలకు వాస్తవాలు చెప్పాలి**
**: సిపిఎం డిమాండ్**

శ్రీకాకుళం, నవంబర్ 1, మేజర్‌న్యూస్: జిల్లా కార్యదర్శి డి గోవిందరావు కార్యదర్శివర్గ సభ్యులు కే మోహన్ రావు స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండోసోల్ కోసం సరుగుజిలి బూర్జ మండలాల్లో జెనకో పేరుతో భూసేకరణ ప్రయత్నిస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాలని జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యేను కోరారు. థర్మల్ పవర్ ప్లాంట్ వలన రిజర్వాయర్ ఆరు టీఎంసీలు నీరుని పవర్ ప్లాంట్ కి ఇవ్వడం వలన శ్రీకాకుళం జిల్లా మారిపోతుందని ప్రజలు ఉపాధి కోల్పోయి వలసల బాట పడతారని వారు అన్నారు థర్మల్ పవర్ ప్లాంట్ వల్ల బూడిదొస్తుందప్ప ఉపాధి రాదని ఎద్దేవా చేశారు. ఇండోసిల్ కంపెనీ కి వ్యతిరేకంగా కరేడులో ప్రజలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేస్తున్నారని కోర్టు కూడా ప్రజలకి భూములకు నీరు ఇవ్వాలని చెప్పిందని గుర్తు చేశారు. ఇండోసల్ కంపెనీ గతంలో స్పార్ట్ మేటర్ కోసం ఒప్పందం చేసుకొని ఇవాళ రాష్ట్రాన్ని దోసుకుంటుందని అలాంటి కంపెనీనకి శ్రీకాకుళం జిల్లా ధారాధత్వం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.వంశధార రిజర్వాయర్ నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వంశీధార రిజర్వాయర్ నీరు వెన్నెల వలస రిజర్వాయర్ నీరు ఇండోల్ సెల్ కంపెనీకి ఇస్తే జిల్లా రైతాంగం పరిస్థితి దుర్భరంగా మారుతుందని వారు అన్నారు. శ్రీకాకుళం జిల్లాకు తీరని ముప్పు ఏర్పడుతుందని అన్నారు. ఇండోసోల్ థర్మల్ పవర్ ప్లాంట్ కోసం ఎందుకు వాస్తవాలు ప్రజలకు చెప్పడం లేదని వారు ప్రశ్నించారు. ఇండోసోల్ థర్మల్ పవర్ ప్లాంట్ కు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండోసోల్ పవర్ ప్లాంట్ ప్రతిపదానా విరామించుకో లని డిమాండ్ చేశారు.




## ఆయుర్వేద వైద్యశాలను పరిశీలించిన ఎమ్మెల్యే

నరసన్నపేట, నవంబరు 1, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం మాకివలస ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శనివారం సందర్శించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి, రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాల అందించాలని సూచించారు. అనంతరము ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఆయుర్వేద వైద్యులు సీతామహాలక్ష్మి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాతన కాలం నుండి ఆయుర్వేద వైద్యంకు విశేష ప్రజాధరణ ఉందని, నేడు కూడా ఆయుర్వేద వైద్యం మంచి ఫలితాలు ఇస్తుందని, మాకి వలస ఆయుర్వేద వైద్యులు ప్రజలకు అందిస్తున్న సేవలు చక్కని ఫలితాలు ఇస్తున్నాయని, ఆయుర్వేదం వల్ల ప్రజా ఆరోగ్యం బాగుంటుందని అన్నారు.



## లే-అవుట్ పరిశీలించిన సుడా అధికారులు

సంతబొమ్మాళి, నవంబరు1, మేజర్‌న్యూస్: మండలం లోని నౌపడలో అక్రమంగా వేసిన లే-అవుతాను సుడా ప్లానింగ్ అధికారి వెంకటేష్ శనివారం పరిశీలించారు. ఈ పంచాయితీ లో సర్వే నెంబరు 385-2,385-3లో ఎకరా 60 సెంట్ల స్థలంలో అక్రమంగా లే-అవుట్లు వేసి అమ్మకాలు చేపడుతున్నారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన లే-అవుటు యాజమాని లోపింటి సునీల్ కుమార్ కు నోటీసులు జారీ చేస్తామని సుడా ప్లానింగ్ అధికారి వెంకటేష్ తెలిపారు. అనుమతులు లేని లే అవుట్లలో స్థలాలు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దని ఆయన చెప్పారు. ఆయన వెంట నౌపడ పంచాయితీ కార్యదర్శి ఉప్పాడ ఉమాపతి ఉన్నారు.






## తుఫాన్ ప్రభావిత గ్రామాల్లో రేషన్ పంపిణీ

**: శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్, ఆర్డీవో**



శ్రీకాకుళం, నవంబర్ 1, మేజర్‌న్యూస్: మొంతా తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన మత్యకార కుటుంబాలకు, ఇతర కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం నిమిత్తం నిత్యవసర సరుకులను అందజేస్తుంది. శ్రీకాకుళం జిల్లా రూరల్ మండలం పెద్ద గనగలవానిపేట మత్యకార కుటుంబాలకు 50 చెప్పున రేషన్ బియ్యం ను శుక్రవారం ఎమ్మెల్యే శంకర్, కలెక్టర్, ఆర్డీవో అందజేశారు. కేజీల బియ్యం, కేజీ ఆయిలు కందిపప్పు ఉల్లిపాయలు బంగాళదుంపలు పంచదార ఒంటి నిత్యవసర సరుకులను కూడా త్వరలో అందిస్తారని తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అందరికీ అందజేయాలని స్థానిక మండల అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం మేలు చేస్తుంది..ధైర్యంగా ఉండండి

శ్రీకాకుళం/ నందిగాం, నవంబర్ 1, మేజర్‌న్యూస్: ఇటీవల సంభవించిన మూంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి పంట నష్టం అంచనాలను నివేదించాలని ఆదేశించడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నియోజక వర్గంలోని నందిగాం మండలం వల్లభరాయ పురం గ్రామంలో ప్రజా సేవలో కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఇంటింటికి వెళ్లి మంత్రి చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టం అంచనాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మేలు జరిగే విధంగా ఆదుకుంటుందన్నారు. ఏ ఒక్క రైతుకు నష్టం జరగదని, ధైర్యంగా ఉండాలని రైతులకు భరోసా కల్పించారు. గతంలో దోమపోటుకు గురై నష్టపోయిన రైతులకు 29 కోట్లు మంజూరు చేసి నష్టపరిహారాన్ని అందించినట్లు గుర్తు చేశారు. విపత్తులు ఏ విధంగా సంభవిస్తాయో ఎవరో ఊహించలేరని, హూద్ హూద్, తితిలి వంటి పెను తుఫానుల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, ముందస్తు చర్యలతో నష్ట తీవ్రతను తగ్గించడంలో సమర్ధవంతంగా పనిచేసిన అనుభవమున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండడం మన అదృష్టమని అన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కోసం రైతులు అధైర్య పడవద్దని, ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. అంతకు ముందు నరేంద్ర పురం గ్రామంలోని తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటను పరిశీలించారు. రూ.5.12 కోట్లతో బి.టి రహదారి పనులు నందిగాం మండలంలోని వల్లభ రాయపాడు జంక్షన్ నుండి దొడ్ద రామచంద్రాపురం వరకు ఉపాధి హామీ పథకం నిధులు అంచనా విలువ రూ.110 లక్షలు, వల్లభ రాయపాడు జంక్షన్ నుంచి నరేంద్రపురం వరకు రూ.197 లక్షలు, పాలూరు రోడ్డు నుండి కొండపేట రోడ్డు వరకు వయా మజ్జువాడా శివరాంపురం బీటీ రోడ్డు నిర్మాణానికి అంచనా విలువ రూ.120 లక్షలు, పాత టెక్కలి నుండి వల్లభ రాయపాడు వరకు వీటి రోడ్డు నిర్మాణానికి రూ.85 లక్షలతో రహదారుల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి ఎన్.కిరణ్ కుమార్, ఆర్డీవో జి.వెంకటేష్, పి ఏ సి ఎస్ అధ్యక్షులు పోలాకి చంద్రశేఖర్ రావు, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు త్రినాధ స్వామి, సహాయ సంచాలకులు జగన్మోహన్ రావు, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ఎం.సుధాకర్, తాసిల్దార్ పి.సోమేశ్వర రావు, తదితరులు, పాల్గొన్నారు.



# అభివృద్ధికి అవినీతి ఆటంకం



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** అభివృద్ధికి అవినీతి ఆటంకంగా మారిందని ప్రతిమనిషి నిజాయితీగా నిబద్ధతతో వున్ననాడే అభివృద్ధి సాధ్యమని ఆంధ్ర విశ్వవిద్యాలయ డా బి. ఆర్. అంబెడ్కర్ న్యాయ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్, దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి ఆచార్య వై.సత్యనారాయణ అన్నారు. విజిలెన్స్ అవేర్నెస్ వీక్ లో భాగంగా నేడు ఆంధ్ర విశ్వవిద్యాలయం వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన కార్యక్రంలో ఆచార్య వై.సత్యనారాయణ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరులు మరియు ప్రభుత్వ ఉద్యోగులు సమగ్రత, నిజాయితీ మరియు పారదర్శకతను పాటించడానికి ప్రతీకగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అన్నారు. ఒక వ్యక్తి ధనవంతుడు అవ్వాలని అనుకోవడంలో తప్పులేదని, కానీ తాను చేరుకోవాలి అనుకునే స్థాయిని చేరుకునేందుకు అవినీతి అనే మార్గంలో ప్రయాణించడం అతనికే కాకుండా దేశానికీ కూడ తీరని నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. వ్యక్తిలో మార్పు రానంతకాలం వ్యవస్థలో మార్పు రాదని అన్నారు. వ్యవస్థ మారాలి అంటే మనిషియొక్క ఆలోచన విధానం పూర్తిగా అనైతిక చర్యలకు దూరంగా ఉంటేనే అది సాధ్యపడుతుందని అన్నారు. ప్రతి వ్యక్తి ఎదుటి వ్యక్తులతో పోల్చిచూసుకోవడం మానివేయాలని దానివలన జరిగే మంచి కన్నా చెడె ఎక్కువ అని అన్నారు. నేడు అవినీతి మరియు ఉపాధిలేమి అనేది అతిపెద్ద సమస్య గా మారిందని దీని వలన అభివృద్ధి అనేది కుంటిపడుతుందని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా అవినీతిని అంతం చేయడం కొంచం కష్టమైన పని అని, కానీ అసాధ్యం మాత్రం కాదని అన్నారు. అదే విధంగా తాను కొంతకాలం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో పనిచేశానని అయన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అదే విధంగా నేపాల్ దేశం రాచరిక పాలన నుండి ప్రజాస్వామ్యం వైపుకు అడుగులు వేసిన తొలినాళ్లలో ఆదేశ రాజ్యాంగ రూపకల్పనలో తానుచేసిన కృషి మరియు అక్కడి అనుభవాలను వివరించారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్ మాట్లాడుతు విజిలెన్స్ అవేర్నెస్ వీక్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని ప్రతి ఒక్కరు అవినీతికి వ్యతిరేకంగా నిలచి దేశం యొక్క అభివృద్ధిలో తాముకూడ భాగం కావాలని అన్నారు. ఈ సందర్భంగా ఏయు విజిలెన్స్ ఆఫీసర్ ఆచార్య చిట్టిబాబు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం తరుపున ఆచార్య వై. సత్యనారాయణను రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్లు, డైరెక్టర్లు, ఆచార్యులు, అధికారులు  బోధనేతర ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం భూముల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు



**ఆరిలోవ, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** శ్రీ వరహా నరసింహ స్వామి సింహాచలం దేవస్థానం 275 సర్వేనెంబర్ భూములలో జోరుగా అక్రమ నిర్మాణ కట్టడాలు బ్రోకర్ల ద్వారా ఊపందుకున్నాయి. విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పేరు చెప్పుకుంటూ కొంతమంది వ్యక్తులు దేవస్థానం భూములలో అక్రమ కట్టడాలకు అన్ని విధాలుగా సిద్ధం చేసుకుంటున్నారు. ముఖ్యంగా 12, 13 వార్డు ల పరిధిలోగల దీన దయ్యాల పురం, బీసీ కాలనీ కొండ ప్రాంతంలో పిల్లర్స్ వేసి స్లాబ్ వేయుటకు చుట్టూ గోడలు కట్టి సిద్ధంగా ఉన్నారు. కొన్నిచోట్ల ఖాళీ స్థలాలు చదును చేశారు. వివరాల్లోకి వెళితే దీన దయ్యాలపురం ప్రాంతంలో కొంతమంది కబ్జాదారులు, బ్రోకర్లు దేవస్థానం అధికారులు కు మేము ఏమి చెబితే అదే అంటూ... స్థలం యజమాని నుంచి అధికారులకు ముడుపులు చెల్లించాలంటూ లక్షల్లో కాజేస్తున్నట్లు సమాచారం. దీన దయ్యాలపురం లో జోరుగా నిర్మాణాలకు కాంట్రాక్టర్ ప్రసాద్ (మేస్త్రి ) స్థల యాజమానుల నుంచి భారీగా సొమ్ములు వసూలు చేస్తూ... దేవస్థానం మట్టి దిబ్బలను తవ్వి కట్టడాలు జరుపుతున్నాడు. చుట్టుపక్కల వారు ఎవరైనా అడిగితే దేవస్థానం అధికారులకు భారీగా సొమ్ములు చెల్లిస్తున్నానంటూ రెచ్చిపోతూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. ప్రసాద్ కు దేవస్థానం అధికారులు పర్మిషన్లు ఎలా ఇస్తున్నారు. దేవస్థానం గాడ్లు ఇంత జరుగుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి ఇతను చేస్తున్న ఆగడాలను అరికట్టి దేవస్థానం నిర్మాణ పనులను ఆపివేయాలని స్థానికులు కోరారు. విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ప్రజలు కు ఏ ఆపద వచ్చినా ముందుండి నిలిచే వ్యక్తి అని అటువంటి వ్యక్తి పేరు చెప్పుకుంటూ దేవస్థానం భూముల్లో లక్షల్లో దోచేస్తున్న కాంట్రాక్టర్ (మేస్త్రి) ప్రసాదు పై చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అభిమానులు, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

# శ్రీ భగవాన్ బిర్సముండా 150వ జయంతి

**- ఉత్సవాలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హెరేందర్ ప్రసాద్**

మధురవాడ: నవంబర్ 01: మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన శ్రీ భగవాన్ బిర్సముండా 150వ జయంతి ఉత్సవాలులో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా పండుగ వాతావరణంలో ఘనంగా ప్రారంభించారు. విశాఖపట్నం రుషికొండలో రాష్ట్ర స్థాయి ప్రారంభోత్సవం కార్నివాల్ ఫ్లాగ్-ఆఫ్ కార్యక్రమంతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎస్. భార్గవి, ఐఏఎస్, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్.. మిషన్ డైరెక్టర్,టీసీఆర్.. టీఎం మరియు హరేంద్ర ప్రసాద్, ఐఏఎస్, జిల్లా కలెక్టర్.. మేజిస్ట్రేట్, విశాఖపట్నం ఘనంగా ప్రారంభించారు. కార్నివాల్లో రాష్ట్రంలోని వివిధ ఐటీడిఏ ప్రాంతాలకు చెందిన గిరిజన కళాకారులు ధింసా, మయూరి, కొమ్ము కోయ, సవర వంటి సాంప్రదాయ గిరిజన నృత్యాలను ప్రదర్శించి, విశాఖ సముద్ర తీర ప్రాంతంలో ఉత్సాహవంతమైన వాతావరణాన్ని సృష్టించారు. రుషికొండ బీచ్ రోడ్ నుండి టీసీఆర్.. టీఎం కార్యాలయం వరకు ఈ కార్నివాల్ శోభాయమానంగా సాగింది. టీసీఆర్.. టిఏం కార్యాలయం నందు జ్యోతి ప్రజ్వలన అనంతరం గిరిజన స్వతంత్ర పోరాట యోధుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి అనంతరం గిరిజన స్వతంత్ర గౌరవార్ధంగ మొక్కలు నాటే కార్యక్రమము ఎస్. భార్గవి, ఐఏఎస్ ఆద్వర్యంలో చేపట్టారు. అనంతరం ప్రారంభోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారికవలస, విశాఖపట్నం లోని వివిధ ఏకలవ్య మోడల్‌రెసిడెన్సీయల్ స్కూల్స్ డా స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ దగ్గబే, టీచర్స్‌పాల్గొన్నారు. ఈ కార్యక్రమం




ప్రధానంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధులందరినీ గౌరవించడం, స్వాతంత్ర్య పోరాటం, సాంస్కృతిక వారసత్వానికి వారు చేసిన కృషిని గుర్తించడం మరియు గిరిజన ప్రాంతాల సామాజిక-ఆర్థిక అభివృద్ధి కోసం ప్రయత్నాలను తిరిగి శక్తివంతం చేయడంపై మరియు మన సాంస్కృతిక వారసత్వం మరియు జాతీయ గౌరవాన్ని కాపాడటానికి రాబోయే తరాలను ప్రేరేపించడానికి దృష్టి సారించింది. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ %డ% మిషన్ డైరెక్టర్ ఎస్. భార్గవి మాట్లాడుతూ "దేశ స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన వీరుల త్యాగాన్ని స్మరించుకోవడం మనందరి కర్తవ్యము. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు 15 రోజులపాటు నిర్వహించబడే కార్యక్రమాలు ఈ ఉద్దేశ్యానికే ప్రతీక" అని పేర్కొన్నారు. అలాగే, "కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న వివిధ గిరిజన సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా చర్యలు కొనసాగుతున్నాయి" అని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్టీడబ్ల్యూ.. ఈఓ, టీసీఆర్.. టీఎం సిబ్బంది, మరియు విశాఖపట్నం ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా వైసిపి కోటి సంతకాల సేకరణ

**- ఆరో వార్డు అధ్యక్షుడు పోతిన ప్రసాద్ ఆధ్వర్యంలో తలపెట్టిన కార్యక్రమానికి విశేష స్పందన**



**మధురవాడ, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలో పీఎంపాలెం ఆఖరి బస్ స్టాప్ సమీపంలో వైఎస్ఆర్సిపి ఆరో వార్డు అధ్యక్షుడు, అనూష క్యాటరింగ్ అధినేత పోతిన ప్రసాద్ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణపై వైసీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త చిన్న శ్రీను ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేస్తున్న తీరును నిరసిస్తూ కోటి సంతకాల సేకరణలో పాల్గొని సంతకాలు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు పోతిన ఎల్లాజీ, పిల్లా రమణ బాబు, గాదె రోశి రెడ్డి, శియాద్రి కనక రాజు, పోతిన సూరి బాబు, వార్డు మహిళా అధ్యక్షురాలు కొండపల్లి వరలక్ష్మి,వాండ్రాసి సూరి అప్పారావు, సత్తి బాబు, నరసింహ రావు, ఎం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గోవుల తరలింపు చేసిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు

**ఆనందపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో గోవులను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. దుక్కవాణిపాలెం- తర్లు వాడ టోల్గేట్ సమీపంలో బొలెరో వ్యాన్‌ను ఆపి తనిఖీ చేసిన పోలీసులు 9 గోవులను నీరు, ఆహారం లేకుండా ఒకటి పై ఒకటి కట్టిపెట్టిన దుస్థితిలో కనుగొన్నారు. విజయనగరం జిల్లా గొర్ల మండలం గొజ్జంగవలస గ్రామానికి చెందిన బి. ఆనంద్, పతివాడ శ్రీను అనే వ్యక్తులు రాజం సంతలో గోవులను కొనుగోలు చేసి తాడేపల్లిగూడెం సంతలో అధిక ధరకు అమ్మాలన్న ఉద్దేశ్యంతో తరలిస్తున్నట్లు విచారణలో తెలిపారు. వారి వద్ద ప్రభుత్వ అనుమతులు, వెబిల్లు పత్రాలు లేకపోవడంతో పోలీసులు వారిపై కేసు నమోదు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కేసును సీఐ చింతా వాసు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై సంతోష్ దర్యాప్తు చేస్తున్నారు.

# ధనుశ్రీ కుటుంబానికి నష్టపరిహారం



**పద్మనాభం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం మద్ది పంచాయతీ తునిపాలం గ్రామంలో ప్రమాదవశాత్తు గెడ్డలో కొట్టుకుపోయి మృతి చెందిన కాళ్ల ధనుశ్రీ కుటుంబానికి రూ.4 లక్షల నష్టపరిహారం చెక్కును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం ధనుశ్రీ కుటుంబానికి అందజేశారు. ఇది చాలా దురదృష్టకర సంఘటన అని ధనుశ్రీ మరణం తనను కలచి వేసిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండలంలో పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ కాకర ఆనంద్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు కోరాడ రమణ, పార్టీ మాజీ మండల అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్, పద్మనాభం పిఏసిఎస్ చైర్మన్ మొకర అప్పలనాయుడు(అన్నమయ్య), మండల తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల వెంకట సత్యనారాయణ,బుగత వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.




## శివనామస్మరణతో మారుమ్రోగిన నర్సీపట్నం

**- భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్న కుటుంబ సభ్యులు**



**నర్సీపట్నం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పవిత్ర కార్తీక మాసం సందర్భంగా నర్సీపట్నం పట్టణం భక్తి శోభను సంతరించుకుంది. “హర హర మహాదేవ శంభో శంకర,” “ఓం నమః శివాయ” వంటి పంచాక్షరీ మంత్ర జపంతో మారుమ్రోగాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో నిర్వహించిన “కార్తీక దీపోత్సవం” కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చింతకాయల పద్మావతి. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ బాబు. రాజేష్ బాబు మహిళలు అశేష సంఖ్యలో పాల్గొని, భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించారు. స్పీకర్ అయ్యన్న కుటుంబం పిలుపుమేరకు నర్సీపట్నంలో భారీ ఎత్తున మహిళల తరలివచ్చి శివనామస్మరణ చేస్తూ దీపోత్సవం లో పాల్గొన్నారు. దీపాల కాంతులతో ఆలయ ప్రాంగణాలు దేదీప్యమానంగా వెలుగొందాయి. మహిళలు సామూహికంగా శివ నామాలను పఠించడం, భక్తి గీతాలు ఆలపించడం వంటివి అక్కడ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. కార్తీక మాసంలో దీపారాధన చేయడం వల్ల సకల పాపాలు హరించి, అష్టైశ్వర్యాలు కలుగుతాయని, ఇల్లు సుఖసంతోషాలతో నిండుతుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ దీపోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



## చిన్నారుల ఆరోగ్యం నిరంతరం పరిశీలించాలి

**: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, నవంబరు 1, మేజర్‌న్యూస్:** చిన్నారులలో ఎనీమియా రాకుండా పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, వారి ఆరోగ్యం నిరంతరం పరిశీలించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. శనివారం అనకాపల్లి మండలం శంకరం గ్రామంలో ఐ.సి.డి.ఎస్. అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టరు ఆకస్మికంగా సందర్శించారు. చిన్నారులతో ముచ్చటిస్తూ వారి పఠనాశక్తిని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్యం పరిస్థితిని నిరంతరం పరిశీలించాలని, బరువు తక్కువగాగల చిన్నారులకు అదనపు పౌష్టికాహారం అందించాలని సూచించారు.

# వీరిపై చర్యలు తీసుకున్నది ఎవరు ఎప్పుడు తీసుకుంటారు

**- వరద ముంపు నుండి కోలుకోలేని పరిస్థితుల్లో ఉన్న పంచాయతీలోని కూడా వదలని డిప్యూటీ ఎంపీడీవో బాబురావు**

**- డిపిఓ పేరు చెప్పి వశీలు చేస్తున్న డిపిఓ ఎందుకు మౌనంగా ఉన్నారు**

**- ఇప్పటికైనా బాబురావు పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు**




**అచ్యుతాపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పంచాయతీల్లో కార్మికులకే జీతాలు ఇవ్వడానికి ఇబ్బంది పడుతున్న సమయంలో ఒక్కో పంచాయతీ వద్ద డిపిఓ పేరుతో డిప్యూటీ ఎంపీడీవో ఐదు వేల రూపాయలు వసూల్ చేయడం మండల డెవలప్మెంట్ డిప్యూటీ అధికారిగా నూతనంగా జాయిన్ అయ్యి బాబురావు నెల రోజులు కాకముందే వసీల్లో ముందు అడుగులో ఉన్నారు మండలంలో ఉన్నటువంటి పంచాయతీ సర్పంచులు సెక్రెటరీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిపిఓ పేరుతో ఒక్కో పంచాయతీలో ఐదు వేల రూపాయలు డిప్యూటీ ఎంపీడీవో వసీలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పుడు వరకు సుమారుగా 12 పంచాయతీలు నుంచి 5000 వేలు నగలు వసూలు చేశారని పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వడానికి పంచాయతీలలో డబ్బులు లేవని అలాంటి సమయంలో ఒక పంచాయతీలో ఐదు వేలు చొప్పున వసూల్ చేయడం దౌర్భాగ్యమని అంటున్నారు. ఇకపైనైనా మిగిలిన పంచాయతీ నిండి వసూలు చేయకుండా సంబంధించిన పై అధికారులు ఎంక్వైరీ చేసి వసీలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచులు సెక్రటరీలు కోరుకుంటున్నారు. ఇలాంటి వరద సమయములో పంచాయతీలో డబ్బులు కాజేస్తున్నారు ఇలాంటి వారిపై పై అధికారులు ఎందుకు స్పందించలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పంచాయతీలో డబ్బు ఎందుకు చేయాలి చేసి డబ్బులతో ఏం చేస్తున్నారు అన్న ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి . 34 పంచాయితీల్లో ఇప్పటివరకు సుమారుగా 12 పంచాయతీల్లో ఐదు వేలు చొప్పున వసూలు చేశారు ఈ విషయంపై డిపిఓ ఎందుకు స్పందించలేదు ఎందుకు స్పందించలేదు. 5000 చొప్పున వశీలు చేసిన పంచాయతీలు అచ్యుతాపురం మోసయ్యపేట చోడపిల్లి వెదురువాడ హరిపాలెం ఆవరాజ్యం పెదపాడు ఉప్పవారం రాజన్నపాలెం ఉప్పాడ తంతడి తిమ్మరాజుపేట ఈ పంచాయతీలో డిపిఓ పేరు చెప్పి 5000 చొప్పున వసూలు చేసిన నూతనంగా డిప్యూటీ ఎంపీ డి ఓ గా జాయిన్ అయ్యి నెల రోజులు కాకముందే వసూలు చేసే పంచాయితీలు జీవనోపాధ్యాయాన్ని పాడు చేస్తున్న బాబురావు వరద ముంపు ప్రాంతమైన తిమ్మరాజుపేట కాజీ పాలెం హరిపాలెం పంచాయతీల్లో సంపద వచ్చే మార్గం లేని పంచాయతీలు ఇలాంటి పంచాయతీలో కూడా డబ్బులు కాజేయడం తప్పుడు పని అనే బాధ్యతలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే చౌడేపల్లి పంచాయతీలో పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడానికి ఇబ్బందిగా ఉంటుంది అలాంటిది ఈ పంచాయతీల్లో కూడా డబ్బులు కా చేసేస్తున్నారు. ఇప్పటికైనా ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంతో కష్టపడి రాత్రంగా పగలనుగా ప్రజల కోసం ప్రాధేయ పడుతుంటే ఇలాంటి అధికారులు వచ్చే మంచి చేసే వారిపై బురద జల్లే విధంగా ఉద్యోగం చేస్తున్నారు వీరిపై ఇప్పటికైనా ఎంక్వైరీ చేసే ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# గల్లంతైన బీసీ హాస్టల్ విద్యార్థి ఆచూకీ కనుక్కోండి

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశం**

**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పరవాడ మండలంలోని ముత్యాలమ్మపాలెం బీచ్ లో బీసీ హాస్టల్ విద్యార్థి గల్లంతు కావడంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత దిగ్ర్భాంతి వ్యక్తంచేశారు. విద్యార్థి ఆచూకీ కోసం విస్తృతంగా గాలించాలని జిల్లా కలెక్టర్ ను, డీబీసీడబ్ల్యూను ఆదేశించారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు. పరవాడ మండలం తానం బీసీ హాస్టల్ లో ఉంటూ రావికమతంలోని తోటవానిపాలెం గ్రామానికి చెందిన సూర్రెడ్డి భానుప్రసాద్ పదో తరగతి చదువుతున్నాడు. తుఫాన్ సెలవుల అనంతరం శుక్రవారం సాయంత్ర హాస్టల్ కు వచ్చాడు. శనివారం హాస్టల్ లో ఎఫ్ఆర్ఎస్ వేసి, అదే హాస్టల్ లో ఉంటున్న తోటి స్నేహితులు పదో తరగతి విద్యార్థి ఎం.చందు, తొమ్మిదో తరగతి విద్యార్థి ఎస్.రామచంద్రతో కలిసి తాము చదువుతున్న తానం ఉన్నత పాఠశాలకు శనివారం ఉదయం వెళ్లారు. వారు స్కూల్ కు వెళ్లకుండా పూర్వ బీసీ హాస్టల్ విద్యార్థి ఎన్.సిద్ధుతో కలిసి పరవాడ మండలంలోని ముత్యాలమ్మ పాలెం బీచ్ కు వెళ్లారు. వారు స్నానానికి సిద్ధమవుతుండగా, సముద్రం ఉధృతంగా ఉందని అక్కడే ఉన్న జాలర్లు హెచ్చరించారు. ఆ మాటలు పట్టించుకోకుండా ఆ నలుగురూ సముద్రంలోకి స్నానానికి దిగగానే, అలల ఉధృతికి లోపలికి కొట్టుకుపోయారు. అదే సమయంలో అప్రమత్తమైన




జాలర్లు చందు, రామచంద్ర, సిద్ధూను కాపాడారు. అప్పటికే భానుప్రసాద్ అలల ఉధృతికి గల్లంతయ్యాడని జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి శ్రీదేవి తెలిపారు. నాలుగు కోస్ట్ గార్డ్ బృందాలతో పాటు గజ ఈతగాళ్లు గల్లంతైన విద్యార్థి తీవ్రంగా గాలిస్తున్నారన్నారి మంత్రి సవితకు తెలిపారు.మంత్రి సవిత దిగ్ర్భాంతి బీసీ హాస్టల్ విద్యార్థి సముద్రంలో గల్లంతయ్యాడన్న విషయం తెలుసుకున్న మంత్రి సవిత.. జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తో ఫోన్లో మాట్లాడారు. తక్షణమే విద్యార్థి ఆచూకీ కనిపెట్టాలని, కోస్టుగార్డులు, గజ ఈతగాళ్ల సాయం తీసుకోవాలని కలెక్టర్ ను, తక్షణమే విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారమందించాలని డీబీసీడబ్ల్యూవో శ్రీదేవిని, బీసీ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజును మంత్రి ఆదేశించారు. విద్యార్థి గల్లంతు కావడంపై ఆ ప్రకటనలో మంత్రి సవిత దిగ్ర్భాంతి వ్యక్తంచేశారు.

# సోషల్ మీడియాలో ప్రచారమైన అపోహలను నమ్మొద్దు..

**- మేమంతా క్షేమంగా, సురక్షితంగా ఉన్నాం**

**- రేవడి గ్రామస్తులు అనకాపల్లి తహసీల్దార్, పోలీసులకు వెల్లడి**

**అనకాపల్లి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** ఇటీవల మొంథా తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు అనకాపల్లి మండలం రొంగలివానిపాలెం పంచాయతీ రేవడి గ్రామంలో కుటుంబాలను ఎవరూ పట్టించుకోలేదన్న విషయాలు సోషల్ మీడియాలో ప్రచారం అయ్యాయని ఆయా ప్రచారాలు ఎవరు నమ్మవద్దని గ్రామస్తులు వాపోయారు. శనివారం రేవడి గ్రామంలో అనకాపల్లి ఇంచార్జ్ తహసీల్దార్ శాంతి భూషణ్, అనకాపల్లి రూరల్ సీఐ అశోక్ కుమార్, డీటీ శేఖర్ తమ సిబ్బందితో వెళ్లి సందర్శించారు. ఈ మేరకు గ్రామంలో ఉన్న 15 కుటుంబాల సభ్యులతో మాట్లాడారు. 30 ఏళ్లుగా ఇదే గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని వాపోయారు. హుదూద్ తుఫాన్ సమయంలోనే తమకు ఎటువంటి హాని జరగలేదని, మా గ్రామం వెదుళ్ళ గెడ్డకు 600 మీటర్ల దూరంలో ఎత్తు ప్రాంతంలో ఉంది గనుక ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదని తెలియజేశారు. తుఫాను సమయంలో సమీపంలో ఉన్న పంట పొలాల దగ్గరకు వెళ్లేందుకు వీలు కాదని ఆ సమయంలో రెవెన్యూ, పంచాయతీ అధికారులు తమ వద్దకు వచ్చి పునరావాస కేంద్రాలకు రావాలని కోరినప్పటికీ తామే వెళ్లలేదని చెప్పారు. ఎల్లప్పుడూ ఐదు రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు తమ దగ్గర ఉంటాయని ఆహారానికి కానీ, ప్రమాదాలకు కానీ అవకాశం లేదని తెలియజేశారన్నారు. కేవలం వ్యవసాయదారిత ప్రాంతం కావడం వల్ల రాకపోకలు సాగించేందుకు మాత్రమే ఇబ్బంది ఎదురైంది తప్ప తమను ఎవరూ పట్టించుకోలేదని సోషల్ మీడియాలో చేసిన ప్రచారం వాస్తవాలు కాదని వారంతా తెలియజేశారు. తామంతా ఆరోగ్యవంతమైన జీవనం సాగిస్తున్నామని, తుఫాన్ సమయంలో పంచాయతీ సెక్రెటరీ మహిళా పోలీస్, ఇతర సచివాలయ అధికారులంతా ఎప్పటికప్పుడు తమ క్షేమం గురించి తెలుసుకుంటూ ఉండేవారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నాగలక్ష్మి, వీఆర్వో భరద్వాజ్, మహిళా పోలీస్ ఇందిర, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.






## ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ పరిశీలించిన ఎంపీడీవో



**సీతానగరం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నాడు ఇంచార్జ్ మండల అభివృద్ధి అధికారి చెల్ల వెంకటరమణ పరిశీలించారు ఈ మేరకు జోగింపేట. ఇప్పలవలస . పాపమ్మవలస. నిడగల్లు వంటి గ్రామాల్లో ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా పించినదారులతో మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నాయి నేరుగా అడిగి తెలుసుకున్నారు అలాగే ఎవరు ఇల్లు బయటకు మరియు రోడ్లపైకి రావద్దని నేరుగా గ్రామ సిబ్బంది మీ ఇంటికి వచ్చి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎక్కడ గుమ్మి కూడదని గ్రామస్తులు కోరారు ఈ మేరకు ఆయనతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శి లతో పాటు సచివాలయ సిబ్బంది ఉన్నారు .

## సీతంపేటని పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తాం - మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం**

**- గిరిజనులకు ఆధ్యుడు బిర్సా ముండా**



**సీతంపేట, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తామని మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. అరకు అందాలను సీతంపేటకు రప్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఆమె తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో మన్యం పర్యాటక సీజన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గిరిజన సాంప్రదాయ నృత్యాలతో మంత్రిని ఆహ్వానించారు.వారితోపాటు మంత్రి గిరిజనులతో కలిపి నృత్యాన్ని చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కూటం ప్రభుత్వం అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశేష కృషి చేస్తున్నారని అన్నారు. అంతకుముందు ముందుగా మెట్టుగూడ వాటర్ ఫాల్స్ లో ఫోటో సెషన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్లాంటేషన్ ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం మెట్టుగూడ జలపాతం నుండి సీతంపేట బస్టాండ్ కూడలి వరకు టూరిజం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో గిరిజన సాంప్రదాయ నృత్యాలతో కలిసి జన జాతీయ గౌరవ దివస్ కార్నివాల్ ర్యాలీని చేపట్టారు. అనంతరం ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో ఏర్పాటుచేసిన హాట్ ఎయిర్ బెలూన్ ను ప్రారంభించారు. అక్కడే ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ ఫెస్టివల్స్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. పార్వతిపురం జిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ నృత్య ప్రదర్శనలను ప్రదర్శించారు.




## నూతన పింఛన్లు పంపిణీ



**పాలకొండ, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలం అర్దలి గ్రామంలో పేద వితంతువులు అయిన సిరిపురం జయమ్మ మరియు భూగత రాజమ్మ కి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మంజూరైనందున పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ఆదేశాల మేరకు పాలకొండ మండల పరిషత్ అధ్యక్ష ప్రతినిధి బొమ్మాలి సుధాకర్ రావు, అర్దలి మాజీ పంచాయతీ సర్పంచ్ కోడి శ్రీహర్రావు , కూటమి నాయకులు మజ్జి శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది చేతుల మీదుగా 4000/- చొప్పున పెన్షన్ డబ్బులు అందించడం జరిగింది. సుదీర్ఘకాలం తర్వాత మంజూరైన ఈ పెన్షన్ల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ కి పాలకొండ మండల పరిషత్ అధ్యక్షులు బొమ్మాలి భాను కి కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరం



**- పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర**

**పార్వతీపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరంని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. పార్వతీపురం మండలం చినమరికి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర లబ్దిదారులకు శనివారం పంపిణీ చేసారు. కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లాగ్రామీణఅభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారాణి,అదికారులు, టీడీపీ నాయకులతో కలిసి లబ్దిదారుల ఇళ్లకు వెల్లిన ఎమ్మెల్యే, పెన్షన్ దార్లను కలిసి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ మొత్తాన్ని వారికి అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విదంగా పెద్దమొత్తంలో పెన్షన్లు అందచేస్తోందని తెలిపారు. ప్రతీ నెలా ఒకటో తేదీన అధికారులు ఇంటివద్దకే వచ్చి పెన్షన్లు అందించడం దేశంలో మొదటిసారి అని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్దులు, వికలాంగులు, కిడ్నీ బాధితులు, వితంతువులకు కొండంత భరోసానిస్తున్నాయని వెల్లడించారు. ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని, సమాజంలో ప్రతీఒక్కరు ఎదగాలని నిరంతరం తపన పడుతుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక దీపారాధన కార్యక్రమం

**- ఏకాదశి సందర్భంగా రామాలయాల్లో దీపారాధన**

**- గిజబలో పాల్గొన్న సర్పంచ్ భాగ్య లక్ష్మి,శంకర్రావు తదితరులు...**




**గరుగుబిల్లి, నవంబరు 1, మేజర్‌న్యూస్:** కార్తీక శుద్ధ ఏకాదశి సంద ర్భంగా శనివారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రామాలయాల్లో కార్తీక దీపారాధన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈసంద ర్భంగా రామాలయాల ప్రాంగణంలో దీపా లను వెలిగించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక దీపారాధన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించారు. మండల పరిధిలోని గిజబ గ్రామంలోని రామాలయంలోని ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దీపా రాధన కార్యక్రమంలో గ్రామపం చాయతీ సర్పంచ్ మండల భాగ్య లక్ష్మి, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల శంకర్రావుతోపాటు, మర డాన గౌరీశంకర్రావు దంపతులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలను వెలిగించారు.అదేవిధంగా మండల పరిధిలోని గరుగుబిల్లి, పెద్దూరు, రావుపల్లి , కొత్తపల్లి, గొట్టివలస, తోటపల్లి , బురదవెంకటా పురం, తదితర గ్రామాల్లోని రామాల యాల్లో కార్తీకశుద్ధ ఏకాదశి సంద ర్భంగా దీపారాధన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.

## కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ముగ్దులై టిడిపిలో చేరాం

**- వైసీపీకి చెందిన 150 కుటుంబాలు టిడిపిలో చేరికలి**

**- సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర**

**బలిజిపేట, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి మేమంతా ఆనందం వ్యక్తం చేస్తున్నామని బలిజిపేట మండలం నారాయణపురం గ్రామ ప్రజలు అన్నారు. శనివారం నారాయణపురం గ్రామానికి చెందిన వైసిపి మాజీ ఎంపీటీసీ మజ్జి శ్రీరామ్మూర్తినాయుడు, మాజీ ఎంపీటీసీ మజ్జి అజయ్ కుమార్, కంఠమనాయుడు వీళ్లతో పాటు 150 కుటుంబాలు, అరుకు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రామ్మోహన్ రావు ( రవి మాస్టర్) ఆధ్వర్యంలో శనివారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ చంద్ర మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఆ దిశగా ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించడం జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారికి టీడీపీ ఎప్పుడూ గుర్తింపు నిస్తుందని, మీ అందరికీ సముచిత స్థానాలు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ సమర్థవంతంగా కూటమి ప్రభుత్వం అమలు చేయడం ఆనందంగా ఉందని, ఇటువంటి అభివృద్ధి గతంలో మేము ఎప్పుడు చూడలేదని అన్నారు. పార్వతీపురం నియోజవర్గంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర చేస్తున్న అభివృద్ధి పనులు ఎంతో సంతోషదాయకమని, ఆయన చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై టిడిపిలో మేమంతా చేరామన్నారు. ఆయన బాటలో నడుచుకొని మేమంతా మా గ్రామ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారంతా ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల పాపినాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన

**– రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు**

**అచ్చుతాపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న పేద ప్రజలకు ఎక్కడా ఇబ్బంది కలగకూడదని ఉద్దేశంతో ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల 1వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారని, స్వయంగా ముఖ్యమంత్రి గారు ప్రతినెల రాష్ట్రంలో ఒక నియోజకవర్గంలో పాల్గొని, పేదవారి కష్టాలు వింటూ వారి సమస్యలను తీరుస్తున్నారని, రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ఎన్నో విదేశీ కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నారని, గూగుల్ రాకతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దశ దిశ



తిరగబోతుందని, ఈనెల 14 15వ తేదీలో విశాఖపట్నంలో పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు నాయుడు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారని, ఉత్తరాంధ్రను పరిశ్రమలతో అభివృద్ధి చేయడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి శ్రీ కోణిదెల పవన్ కళ్యాణ్ , రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో మెంతా తుఫాన్ లో నష్టపోయిన ప్రతి ఒక్క బాధితుల్ని ఆదుకుంటామని, ఎవరు నిరాశ చెందకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీలా తులసీరామ్, కాండ్రేగుల అప్పారావు, సర్పంచ్ భాగ్యలక్ష్మి శివబాపునాయుడు, పిఎసిఎస్ చైర్మన్ జగ్గాప్పారావు, గ్రామ అధ్యక్షులు కర్రిభద్రరాజు, జనసేన నాయకులు శరగడం నాగార్జున, మండల కార్యదర్శి మల్ల చిన్నబాబు, ఎస్సీ సెల్ నాయకులు రేవడి కృష్ణ, కర్రి వెంకు నాయుడు,ఎల్లపు గోవింద, మండల ఐటీడీపీ కన్వీనర్ వెంకటేష్, వెలగా గోవింద,నీలం జోగేష్,సరగడం నారాయణ మూర్తి, కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ తరవాత పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**అచ్చుతాపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** శుక్రవారం రామన్నపాలెం గ్రామ పంచాయతీలో తుఫాన్ తరవాత గ్రామ సర్పంచ్ ధర్మరెడ్డి డ్రీమ్స్ నాయుడు రామన్నపాలెం పంచాయతీ కార్యదర్శి కరణం నాగేశ్వరరావు కలిసి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు రామన్నపాలెం పంచాయతీ వరద కారణంగా పేరుకుపోయిన చెత్తను శుక్రవారం పాచితికార్యం గురించే తొలగించడం జరిగింది.మొత్తం శుభ్రం చేయించి ప్రజలకు ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ సరోజినీ నాగమణి తదితరులు పాల్గొన్నారు

## దేవరాపల్లిలో పెన్షన్ లు పంపిణీ



**దేవరాపల్లి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ దారులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయోవృద్ధులకు, వితంతువులకు, ప్రత్యేక ప్రతిభావంతులకు, ఒంటరి మహిళలకు వీరి జీవితాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనంత ఉమాదేవి, వీఆర్వో బి. నాగేశ్వరరావు,ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, వార్డ్ మెంబర్ దీవి శంకర్రావు, ఎంపీపీ స్కూల్ కమిటీ చైర్మన్ వంజంగి సూర్యనారాయణ, సబ్బవరపు మాలి బాబు, గవిరెడ్డి సింహ, అల్లు దేవుడు నాయుడు, సబ్బవరపు శివ శంకర్, అల్లు ఆబద్ధం, కిలాడీ జ్వాలా తదితరులు పాల్గొన్నారు

## మూగజీవాల ఆరోగ్య పరీక్షల గదిని ప్రారంభించిన

**: ఎమ్మెల్యే విజయ్ కుమార్**



**అచ్చుతాపురం, నవంబర్ 01, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం భాగవతుల చారిటబుల్ ట్రస్టులో నూతనంగా వెటర్నరీ జినామిక్స్ ప్రైవేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూగజీవాల ఆరోగ్య పరీక్షల గదిని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. బిసిటీలో అధునాతన శాస్త్ర సాంకేతికతో ఏర్పాటు చేసిన పరీక్షల గదిని ప్రారంభించిన అనంతరం అక్కడ నెలకొల్పిన టెక్నాలజీ,అవి పనిచేసే తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మనుషులతో పాటుగా ముగా జీవాలు కూడా చాలా ముఖ్యమని, వాటి బాగోగులకై బిసిటి వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ మోహన షీలా, బిసిటి వైద్య బృందం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మద్దతుతో ఉద్యమిస్తాం

**– మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు**



**దేవరాపల్లి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల పేద ప్రజల మద్దతుతో కూటమి పాలన వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని మాజీ డిప్యూటీ సీఎం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు బూడి ముత్యాల నాయుడు ధ్వజమెత్తారు. ఎంపీపీ సర్పంచ్ చింతల బుల్లి లక్ష్మీ చింతల వెంకటరమణ ఆధ్వర్యంలో మండలంలోని ఏ. కొత్తపల్లి గ్రామంలో శనివారం కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బూడి మాట్లాడారు. పేద వైద్యవిద్యార్థులకు అభ్యున్నతికి విద్యా వైద్యం అందించాలని దృఢ సంకల్పంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు వైద్య అభ్యసించకూడదనే దురుద్దేశంతో కూటమి ప్రభుత్వం కాలేజీలను రద్దు చేసే దిశగా పావులు కదుపుతుందని ఆయన విమర్శించారు. కూటమి దుశ్చర్యలను, అన్యాయాలను ప్రజలకు వివరిస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. అనంతరం రచ్చబండ వద్ద ప్రజలతో సమావేశమై కూటమి నాయకులు చేస్తున్న కుటిల రాజకీయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రి సత్యం, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు పందూరి నాయుడు, పెద్దాడ ఈశ్వరరావు, కంచిపాటి వెంకటరమణ, లక్కరాజు పెద్ది నాయుడు విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోటూరువాని పాలెం లో ఘనంగా జరిగిన జన్మదినోత్సవ వేడుక



**అచ్చుతాపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మోటూరువానిపాలెం లో అంబికా స్వీట్స్ అధినేత మోటూరు అప్పలరాజు మనవడు చిరంజీవి రిషిదర్ వెంకట్ చరణ్ ప్రథమ జన్మదినోత్సవ వేడుక ఘనంగా చేశారు ఈ కార్యక్రమానికి శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాల చైర్మన్ బలిరెడ్డి అప్పారావు వ్యవస్థాపకులు కర్రి వెంకట రమణ సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ భరోసా సంఘం అధ్యక్షురాలు కె. వాణిశ్రీ కాపునాడు మహిళా అధ్యక్షురాలు మహాలక్ష్మి వీర మహిళ సతివాడ జ్యోతి కేటీబి జేఏసీ నాయకులు గుర్రాల రమేష్ నాయుడు కుర్రి అప్పారావు గంజి రామకృష్ణ లోవరాజు శంకర్ రావు మోటూరు సత్యారావు మోటూరు సన్యాసినాయుడు మజ్జి మాలినాయుడు గంగాధర్ హారి బాబు వరహాలు ఎల్లయ్య నాయుడు, నాగేశ్వరరావు స్వామి సత్యనారాయణ శంకర్ రావు పైడ్రాజు కొల్లేటి చెన్నారావు తదితరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు ఈ సందర్భంగా వచ్చిన ప్రతి ఆహ్వానితులకు అప్పలరాజు విందు, స్వాములకు బిక్ష ఏర్పాటు చేసి ఆహ్వానితులను ఆహ్వానించారులి.

## ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, నవంబరు 1, మేజర్‌న్యూస్:** ప్రతి లబ్ధిదారునికి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు సక్రమంగా అందేలా పంపిణీ పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టరు శనివారం అనకాపల్లి మండలం శంకరం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు పంపిణీ విధానంపై ఆరా తీసి సక్రమంగా సకాలంలో అందుతున్నది, లేనిది వాకబు చేసారు. ఫించన్లు అందిస్తున్నప్పుడు సిబ్బంది తీరును అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్య పెన్షను పొందుతున్న మద్దిరాల మరియమ్మ, వంకర అప్పలనర్సమ్మ, గూనూరు చిన అప్పారావు లకు మరియు వింతతు పెన్షను పొందుతున్న కొత్తపల్లి సౌభాగ్యలక్ష్మిలకు పెన్షన్లు అందించారు. జిల్లాలో జరుగుతున్న పెన్షన్లు పంపిణీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శతశాతం పెన్షన్లు పంపిణీ పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ప్రోజెక్టు డైరెక్టరు కె.శచీదేవి, మండల అభివృద్ధి అధికారిణి ఆశాజ్యోతి, పంచాయతీ సెక్రటరీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిటకిటలాడిన దేమునిగుమ్మం వెంకన్న ఆలయం

**అనకాపల్లి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శనివారం స్వామివారిని దర్శించుకోవడానికి తెల్లవారు జామున నాలుగు గంటల నుండి భక్తులు క్యూ లైన్ లో వేచి ఉండటంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఐదు గంటలకు స్వామివారి సుప్రభాతం, మంత్రపుష్పం, నక్షత్ర హారతి, భోగం అనంతరం భక్తులకు దర్శనాలు ప్రారంభమయ్యాయి. కార్తీక ఏకాదశి పర్వదినం శనివారం రోజున రావడం భక్తులు వేలాదిగా వస్తారని ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, దేవాలయం ఈవో బి మురళీకృష్ణ, అర్చకులు పులకడం గిరిబాబు, పులకండం ప్రసాదు, నాలుగు రోజులు ముందు నుండి దేవాలయం లోపల క్యూలైన్లు ఏర్పాటు చేయడం కారణంగా, భక్తులు తోపులాట్లు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా అత్యధికంగా భక్తులు స్వామివారి దర్శనంతో పాటు దేవాలయంలోని రెండు మండపాల్లో కార్తీక దీపాలు వెలిగించి భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిమిషానికి 22 నుంచి 25 మంది భక్తులు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు సుమారుగా



10,000 మంది శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారని, సాయంత్రం కూడా భక్తులు తాకిడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ మాజీ సభ్యులు గోలి మురళి, సిహెచ్ నూకరాజు, వేదుల సూర్యప్రభ, కొణతాల అరుణ, సోమధుల తులసి, మహిళా కానిస్టేబుల్స్, అర్చకులు, దేవాలయం సిబ్బంది తదితరులు భక్తలకు విశేష సేవలందించారు.

## సంఘం ఆర్థిక లావాదేవీలుపై ఈ నారీలకు శిక్షణ



**దేవరాపల్లి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** డ్వాక్రా మహిళల ఆర్థిక లావాదేవీల వివరాలు సేకరణపై మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జి. లావణ్య ఆధ్వర్యంలో ఈ-నారీలకు మన డబ్బులు మన లెక్కలు అన్న అంశాలపైన డ్వాక్రా మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు దీని ఉద్దేశం ప్రతి సంఘము వారు చేస్తున్న పొదుపులు, అప్పులు, ఆర్థిక వివరాలు తీసుకున్న శ్రీనిధిలోను బ్యాంకు లింక్ ఏది ఉన్నది లోన్లను పొందిన ప్రతి ఒక్క సభ్యురాలు వివరాలు మొబైల్ యాప్ మన డబ్బులు మన లెక్కలు యాప్ ద్వారా ప్రతి ఒక్క సభ్యురాలు తన ఆర్థిక ఆదాయం తెలుసుకొవడానికి సంఘంలో చదువుకున్న సభ్యురాలను 10 సంఘాలకి ఒకరు చొప్పున ఈ-నారీలు గుర్తించి వారికి తనకు కేటాయించిన ఈ పది సంఘాల యొక్క సభ్యుల ఆర్థిక లావాదేవీలు అన్ని తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఎస్. ప్రభాకర్, సిసిలు, మొదటిగా కేటాయించిన పది గ్రామ సంఘాల ఈ-నారీలు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**పాయకరావుపేట, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం వెంకటనగరం గ్రామం లో మోంథా తుఫాన్ ప్రభావంతో మత్స్యకారులు ఇంటికే పరిమితం అవడంతో రాష్ట్ర ప్రభుత్వం అందించిన 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను శనివారం టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,గ్రామ సర్పంచ్ వంకా రమణ చేతుల మీదగా మత్స్యకార కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు,వంకా శివ కుమార్,వంకా హరి,పారా గాలి బాబు తదితరులు పాల్గొన్నారు.

## జెడి పేటలో ఉపాధి హామీ పథకం 2026 27 గ్రామసభ



**వి మాడుగుల, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో జమాదేవి పేట 2026 27 ఉపాధి హామీ సంబంధించిన ఉపాధి హామీ పథకములో చేపట్టబోయే పనులు గ్రామసభలో ఆమోదం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారాం గ్రామ సర్పంచ్ కోసిరెడ్డి కృష్ణమూర్తి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ఏ పీ ఓ. జి మురళి టెక్నికల్ అసిస్టెంట్ ఆనందబాబు కూటమి నాయకులు ఉపాధి వేతనదారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## రోడ్లు తవ్వుతున్న మట్టిని ప్రైవేటు లేఔట్లకు తరలిస్తున్న

### - పట్టించుకోని అధికారులు



అచ్చాపురం నవంబర్ 1 మేజర్ న్యూస్.. అచ్చుతాపురం అనకాపల్లి రోడ్డు విస్తరణలో భాగంగా వాల్ నిర్మాణం ఇరువైపులా జరుగుతున్నది గత మూడు రోజుల నుంచి నిర్మాణం కోసం తీస్తున్న మట్టిని ఓ ప్రైవేటు లేఅట్టు కప్పడానికి సుమారుగా ఇప్పటివరకు వెయ్యిలోల్లు పైనే తోలారని చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒక ట్రాక్టర్ తో మట్టిని తీసుకెళ్తేనే అధికారులు లేనిపోని రాదంతం చేసే ఇబ్బందులకు గురిచేస్తారు అలాంటిది పట్టపగలు రాత్రులు వందల నోళ్లు మట్టిని మూడు రోజుల నుంచి తరలిస్తున్న ఎవరు పట్టించుకోకూడదు పట్టించుకోకపోవడం ఏమిటని అధికారులపై ప్రజలు గుసగుసలాడుతున్నారు రోడ్డు కాంట్రాక్టర్ ప్రైవేట్ లే వాడితో బేరం కుదుర్చుకొని ప్రభుత్వం సొమ్మని అన్యాయంగా అమ్ముకొని డబ్బు చేసుకుంటున్నారని అంటున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు పట్టించుకోని రోడ్డుకు తవ్విన మట్టిను రోడ్డుకే ఉపయోగించాలి తప్ప లేఒట్లకు అమ్ముకోవడం ఏమిటని ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు దీనిపై ఎంక్వైరీ చేసి పై అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని గ్రామస్తులు కోరుకుంటున్నారు లేకుంటే పై స్థాయిలో ఫిర్యాదు చేయ వస్తుందని అంటున్నారు

## మోసయ్యపేట పంచాయతీలో పారిశద్ధ్య కార్మికులచే పారిశుద్ధ్య పనులు



**అచ్చుతాపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో మోసయ్యపేట పంచాయితీలో తుఫాన్ కారణంగా వీధులన్నీ బురదమయంగా మారి దుర్వాసన రావడంతో గ్రామ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు గమనించిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పారిశుద్ధ కార్మికులచే వీధులన్నీ శుభ్రం చేయించి బీజింగ్ చేయించారు దీంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన

### : ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో మునగపాక మండలం శెట్టిబలిజి గ్రామంలో శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజామునే పింఛన్లు అందిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అదే విధంగా నియోజకవర్గంలో మొంథా తుఫాన్ లో నష్టపోయిన ప్రతి ఒక్క బాధితుల్ని ఆదుకుంటామని, ఎవరు నిరాశ చెందకుండా ఉండాలని తెలిపారు.అనంతరం ఎస్సి కాలనీలో శారదానదికి గండి పడి నీట మునగడంతో ఎమ్మెల్యే గారు చొరవ తీసుకుని తక్షణమే పారిశుద్ధ్య పనులు మెరుగుకు ఆదేశించారు. దగ్గరుండి పనులను పర్యవేక్షించి,నీట మునిగిపోయే సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచించాలని అధికారులతో అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## 26 వార్డులో పింఛన్ పంపిణీ

### : చింతకాయల పద్మావతిలి



**నర్సీపట్నం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డుకు చెందిన కౌన్సిలర్, గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి శనివారం తెల్లవారుజామున 6 గంటలకు ప్రారంభమైన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఇంటింటికీ స్వయంగా వెళ్లి అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ నగదు అందజేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రోత్సాహంతో నర్సీపట్నం పట్టణ అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ కోరుప్రోలు శ్రీనివాస్ రావు, 28వ వార్డ్ కౌన్సిలర్ డబ్బీర్ శ్రీకాంత్, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహానటి సావిత్రి సాంస్కృతిక కళ్యాణ వేదిక ప్రారంభం



**పాయకరావుపేట, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం నామవరం గ్రామంలో శనివారం మహానటి సావిత్రి సాంస్కృతిక కళ్యాణ వేదిక ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి ముఖ్య అతిథిగా విచ్చేశారు.గెడ్డం బుజ్జి మాతృమూర్తి గెడ్డం అచ్యుతాంబ చేతుల మీదగా ఈ కళ్యాణ వేదిక ప్రారంభోత్సవం జరిగింది.అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గెడ్డం వెంకటేశ్వర గాంధీ,గెడ్డం బుజ్జి కుటుంబ సభ్యులు,పల్లి దుర్గారావు,లోవా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో ఎం.జగన్నాధపురంలో ఏకాహ భజన

**అచ్యుతాపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో ఎం జగన్నాధపురం గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక పండుగ(సంబరం) మహొూత్సవంలో భాగంగా కార్తీక ఉత్థాన ఏకాదశి సందర్భంగా భజన బృందాలు ఏకాహం భజన (ఒకరోజు మొత్తం) చేపట్టారు.ఈ భజనా కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కరెడ్ల బుల్లెమ్మ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.. అనంతరం శ్రీ బాల గణపతి భజన బృందం వారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం అతి వైభవంగా నిర్వహించారు. ఈ భజన కార్యక్రమానికి చుట్టుపక్క గ్రామాల నుండి భజన చేయడానికి వచ్చారు . గ్రామ పెద్దలు భజన భక్తులు వారికి భోజన వసతి, తాగునీటి సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో కరెడ్ల సూర్య ప్రకాష్, భీమిని నాగేశ్వరరావు,పతివాడ చిన్నయ్య నాయుడు, విసం నానాజీ, పీలా శ్రీను,భజన భక్తులు బంటు ఆనంద్, కొమిరెడ్డి బాబ్జి, శానాపతి కాశీనాయుడు,మట్టా సర్వ లక్ష్మి, బంటు రాము, పీలా కుమారి , సొంటిన శ్రీనివాసరావు, సేనాపతి కన్నబాబు తదితర భజన భక్తులు పాల్గొన్నారు.



## తుఫాను బాధితులకు నిత్యవసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పంచకర్ల



**పరవాడ ,నవంబర్ 1, మేజర్ న్యూస్:** మెంథా తుఫాన్ తో నిరాశ్రయులై పునరావాస కేంద్రాల్లో ఉంటున్న వారికి తక్షణ సాయంగా ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. శనివారం మండలంలో గల ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలతో కలిసి నిత్యవసర సరుకులను పునరావాస కేంద్రంలో ఉంటున్న వారికి పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు ఎంపీడీవో రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, చీరలు పంపిణీ



**నర్సీపట్నం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో శనివారం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, తుపాన్ బాధిత మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మొంథా తుపాన్ సమయంలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేలా విశేష కృషి చేసిన పారిశుధ్య కార్మికులకు తమ వంతుగా ఈ దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే తుపాన్ కారణంగా అవస్థలు పడుతున్న పేద మహిళలకు చీరలు పంపిణీ చేశామని తెలిపారు. పేదలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వివరించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోలుపర్తి శ్రీనివాసరావు, వర్రే నరసింహ, మల్లాటి శ్రీను, గుడివాడ అశ్విన్ కుమార్, గుడివాడ కృష్ణ, మాకిరెడ్డి వెంకటరమణ, సింగంపల్లి దొరబాబు తదితరులు

## విశాఖ ఆస్పత్రికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన ఎంపీటీసీ పి ఎస్ ఆర్



**మునగపాక, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో నాగవరం పంచాయతీకి చెందిన కరణం వారి వీధిలో ఉన్న కరణం అప్పలనాయుడు కిడ్నీ సమస్యతో విశాఖపట్నం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు, ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో భాగంగా శనివారం వైజాగ్ వెళ్లి ఎంపీటీసీ పాలిపిని శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రమణ 10,000/ పెన్షన్ను పంపిణీ చేశారు, కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకే పెన్షన్ ఒకటో తేదీన అందేలా చర్యలు తీసుకుంటున్నారని, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఎంపిటిసి పాలపిని శ్రీనివాసరావు తెలిపారు

## సాయిబాబా మకర తోరణానికి బొడ్డేడ ప్రసాద్ చేయూత

**మునగపాక, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో పెద్ద రామాలయం లో వెలిసిన శ్రీ శిరిడి సాయిబాబా కి మాకరాతోర్ణం విరాళం ఇచ్చిన దాత (అనకాపల్లి పార్లమెంట్ వైసిపి సమన్వయకర్త, )బొడ్డేడ ప్రసాద్ 12000 రూపాయలు ఇవ్వడం జరిగింది, అలాగే ఈ మకరతోర్ణం అయన చేతులు మీదుగా శనివారం ఏకాదశి రోజున ప్రారంభించడం జరిగిందని పెత్తకంశెట్టి రామాజోగినాయుడు తెలిపారు, బొడ్డేడు ప్రసాద్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పార్టీలకతీతంగా నాయకులు ప్రజలు పాలుపంచుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పెతకం శెట్టి రామ జోగినాయుడు, కాండ్రేగుల నూకరాజు, బొడ్డేడ సత్యనారాయణ, మల్ల కనుమ నాయుడు, పథకం శెట్టి లీలా భాస్కర్, కొణతాల శివరామకృష్ణ, కాండ్రేగుల శ్రీనివాసరావు, కాండ్రేగుల జానకిరామ్, మల్ల శేషు, దాడి గణేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పంచదార్ల ఫణిగిరి ప్రదక్షిణ గోడ పత్రిక టి-షర్టు ఆవిష్కరణ

**– ఎమ్మెల్యే సుందర్ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



**అచ్చుతాపురం, నవంబర్ 01, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం పంచదార్ల గ్రామంలో అతి ప్రాచీన పుణ్యక్షేత్రమైన పంచదార్ల శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి వారి ఫణిగిరి ప్రదక్షిణ నవంబర్ 5వ తేదీ బుధవారం ఉదయం 5గంటల నుండి జరగబోయే ఫణిగిరి ప్రదక్షిణ గోడ పత్రికను,టి-షర్టను స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**– టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు**



**పాయకరావుపేట, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, తెలుగుదేశం పార్టీ మత్స్యకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు అన్నారు.ఈ సందర్భంగా వెంకటనగరం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొంథా తుఫాను సమయంలో రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు తామంతా తీర ప్రాంతాల్లో పర్యటించి మత్స్యకారులను అనుక్షణం అప్రమత్తం చేశామని తెలిపారు.మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు.తుఫాను సమయంలో కనిపించని వైసిపి నాయకులు తుఫాను వెళ్ళాక వచ్చి మత్స్యకారులు నష్టపోయారు,ఆదుకోవాలని విమర్శలు చేయడం సరికాదని అన్నారు.గ్రామ సర్పంచ్ వంకా రమణ మాట్లాడుతూ 50 సంవత్సరాల దాటిన ప్రతి ఒక మత్స్యకారుడికి పెన్షన్ అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు.సబ్సిడీ పై ఇంజన్లు మంజూరు చేసే అవకాశం వచ్చిందని, వలలు కూడా మంజూరయ్యని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మత్స్యకారులకు ఎప్పుడు న్యాయం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు,వంకా శివ కుమార్,వంకా హరి,పారా గాలి బాబు తదితరులు పాల్గొన్నారు.

## మూలపేట గంగాలమ్మ అమ్మవారి గుడిలో బంగారు, వెండి, ఆభరణాలుహుండీ చోరీ

**మునగపాక, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలో మూలపేట గ్రామ ఇలవేల్పు అయినా శ్రీశ్రీశ్రీ గంగాలమ్మ అమ్మవారి గుడిలో రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసి అమ్మవారి పావుతులం బంగారం శతమానం మరియు ఐదు తులాల వెండి శతమానం సుమారు పదివేల రూపాయలు హుండీ డబ్బులు దొంగలించడం జరిగింది పోలీస్ స్టేషన్కు కంప్లైంట్ ఇవ్వగా గురువారం పోలీసులతో పాటు అనకాపల్లి ఫారెన్సిక్ ల్యాబ్ నుంచి అధికారులు వచ్చి వేలిముద్రలు సేకరించడం జరిగింది, దొంగలు తెలివిగా సీసీ కెమెరాలు, వాటికి సంబంధించిన కంప్యూటర్ హార్డ్ డిస్క్ ను దొంగలించుకుపోయారు, దొంగలకు అమ్మవారు అనే భయం కూడా లేకుండా దొంగలించడం ఆశ్చర్యమని , దొరికిన దొంగలను అమ్మవారి గుడి దగ్గర బలి ఇవ్వాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు

# బొడ్డగొంది గ్రామంలో తాగునీరు సౌకర్యం కల్పించాలి!

**– మహిళల లు ముక్తకంఠంతో ఆవేదన!**

పెదబయలు నవంబర్ 1 మేజర్ న్యూస్. మండలంలోని మారుమూల కొరవంగి పంచాయతీ, బొడ్డ గొంది గ్రామంలో దీర్ఘకాలంగా పట్టి ప్రజలను పీడిస్తున్న తాగునీరు సౌకర్యం కల్పించాలని మహిళలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. శనివారం విలేకరులకు అందించిన ప్రకటన సారాంశం బుడ్డ గొంది గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం చేయాలని స్థానిక పాలకులను మొదలు మండల పరిధిలోని అధికార్లను తాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వము నిర్వహించిన కార్యక్రమంలో మెమొరాండం సమర్పించిన త్రాగునీరు సమస్య పరిష్కారం కాలేదని మహిళలు ముక్తకంఠంతో ఆవేదన వ్యక్తంచేశారు, అలాగే కాలి బిందెలతో ఊట గడ్డ వద్ద నిరసన వ్యక్తం చేశారు. గత్యంతరం లేక పారే గడ్డ కలుషిత నీరు త్రాగి



రోగలబారిన పడి రోగాలతో సతమతమవుతున్న వారు పేర్కొన్నారు, ఇప్పటికైనా మా సమస్యలు పై స్పందించి గుక్కెడు తాగు నీరు ఏర్పాటు చేయాలని బొడ్డగొంది మహిళలు డిమాండ్ చేశారు.

## కాశీబుగ్గ ఆలయం -తిరుమలపై అలిగిన ఓ భక్తుడి పంతం !



శ్రీకాకుళం, నవంబర్ 1, మేజర్‌న్యూస్: కాశీబుగ్గలో తొక్కిసలాట జరిగిన ఆలయం ప్రభుత్వ నిర్వహణ లో లేదు. కనీసం దేవాదాయ శాఖకూ తెలియదు. పూర్తిగా ప్రైవేటు స్థలంలో హరిముకుంద్ పాండా ఒడిషా వ్యక్తి నిర్మించారు. పన్నెండు ఎకరాల స్థలంలో ఐదు కోట్లకు పైగా సొంత డబ్బులు పెట్టి ఆలయాన్ని నిర్మించాడు. జులైలోనే ప్రారంభించాడు. మూడు నెలల్లోనే పెను విషాదం చోటు చేసుకుంది. ఈ పాండా అనే పెద్దాయన ఆలయం నిర్మించడానికి తిరుమలపై అలగడమే కారణం. ఆయన తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లినప్పుడు తనకు తనివితీరా దర్శనానికి అవకాశం కల్పించలేదని ఫీలయ్యారు. కోట్లాది మంది భక్తులు ఒక్క క్షణం దర్శనం చేసుకుని సంతృప్తి పడుతూంటే ఆయన మాత్రం.. తనకు సంతృప్తికరమైన దర్శనం దొరకలేదని.. ఏకంగా ఆలయ నిర్మాణానికే సిద్ధపడ్డారు. సొంతంగా పన్నెండు ఎకరాలను కొనుగోలు చేసి ఆలయం నిర్మించారు. ఆయన పంతం నెగ్గించుకున్నారు. ఆయన చేసిన పని వల్ల.. ఆ ఆలయానికి విపరీతమైన ప్రచారం కూడా వచ్చింది. అదే ఇప్పుడు పెను విషాదానికి కారణం అయిందని స్థానికుల సమాచారం.

## వీధిలో నిలిచిన మురుగునీరు



నరసన్నపేట, నవంబర్ 1, మేజర్‌న్యూస్: నరసన్నపేట మేజర్ పంచాయతీ కోవెల వీధిలో గత వారం రోజులుగా మురుగునీరు నిలిచి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు కాలువ మూతపడడంతో ఈ సమస్య ఉత్పన్నమైందని, గ్రామపంచాయతీ అధికారులకు పలుమార్లు విన్నవించినా సమస్యపై స్పందించడం లేదని, మురుగునీరు నిలిచిపోవడం వల్ల దుర్గంధం వ్యాపించి, వాసన భరించలేక తలుపులు తీసేందుకు కూడా భయపడుతున్నామని వీధివాసులు అంటున్నారు. కనీసం ఉన్నతాధికారులైన తమ సమస్యపై స్పందించి గ్రామపంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తే సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతారేమో అని సమస్యను పత్రిక ముఖంగా తెలియజేస్తున్నామని వీధి వాసులు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎల్విఆర్ డిగ్రీ కళాశాలలో "సంకల్పం" అవగాహన



నరసన్నపేట, నవంబర్ 1, మేజర్‌న్యూస్: స్థానిక ఎల్విఆర్ డిగ్రీ కళాశాలలో ఈరోజు మహిళలు కోసం "నారీ శక్తి" కార్యక్రమం అలాగే పురుషులు కు "సంకల్పం" అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ముఖ్యంగా మహిళలు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైమ్ గురించి వివరించారు అలాగే ట్విట్టర్, ఫేస్బుక్ %డ% ఆన్లైన్ అవి ఎంత ఉపయోగకరంగా ఉన్నాయో అలాగే వాటి పట్ల అశ్రద్ధగా వహిస్తే జరిగే నష్టాలు గురించి కూడా వివరించారు అలాగే బాయ్స్ కోసం సంకల్పం (ఫైట్ ఎగైనెస్ట్ డ్రగ్స్) డ్రగ్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది ఇందులో విద్యార్థులు మద్యానికి ,పొగాకు గంజాయి, హెరాయిన్, కొకైన్ కొన్ని రకమైన మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల కోసం ఏఎస్ఐ, బి. తులసి నాయుడు వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. ప్రసాదరావు,ఎ.ఒ, జి.వి జగన్నాధ రావు ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం..

**: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



నరసన్నపేట, నవంబర్ 1, మేజర్‌న్యూస్: పేదల పాలిట పెన్నిధిగా, నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం పోలాకి మండలం, తలసముద్రం పంచాయతీ, మల్లపేట గ్రామంలో లబ్దిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. పేదల పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తూ అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నాం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4 వేలు పింఛను మన రాష్ట్రంలోనే ఇస్తున్నామన్నారు. తీవ్ర అనారోగ్యంతో ఉండి, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛను మంజూరు చేసే కార్యక్రమం కూటమి ప్రభుత్వమే చేస్తుందన్నారు. పేదల సంక్షేమం, అభివృద్దే ప్రధాన అజెండాగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మరియు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , పోలాకి పిఏసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు , మాజీ సర్పంచ్లు ప్రగడ సూరిబాబు ,భావన ప్రసాదరావు , చిట్టి సింహాచలం ,భైరి సుందరరావు ,పండి శ్రీను , నవీన్, ఎంపీడీవో , సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం

**– పీజీ పేటలో పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంకర్, కలెక్టర్, ఆర్డీవో**

**– తుఫాన్ కారణంగా కొట్టుకుపోయిన బీచ్ ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్, కలెక్టర్, ఆర్డీవో**



శ్రీకాకుళం, నవంబర్ 1, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలంలోని పీజీ పేట, గ్రామాలలో శనివారం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో పింఛను కోసం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అనేక ఇబ్బందులు పడేవారని వారి జీవితాల్లో సంతోషాన్ని నింపింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. పింఛన్ పెంపుతో వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు ఆసరా కలిగిందని ఆయన వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో శ్రీకాకుళం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గం గా అభివృద్ధి చేసి నిలుపుతానని ఈ సందర్భంగా శంకర్ హామీని ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ కష్టాలు తీర్చి వారి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం తుఫాను కారణంగా బీచ్ కొట్టుకుపోయిన ప్రాంతాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూనిటీ ఫర్ చారిటీ ట్రస్ట్ సభ్యులు అముల్ పాలడబ్బాలు పంపిణీ




దుంబ్రిగుడ, నవంబర్ 1, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సొవ్వ పంచాయతీ, కరకవలస గ్రామానికి చెందిన తాంగుల మొద్దు పెంచుకుంటున్న పాపకు అముల్ పాలడబ్బాలను యూనిటీ ఫర్ చారిటీ ట్రస్ట్ సభ్యులు జోష్ ఫిన్, డాక్టర్ నీలి నారాయణరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ట్రస్ట్‌పై కృతజ్ఞతలు తెలిపారు. 2001లో నీలి ఆదిత్య ఆధ్వర్యంలో స్థాపించబడిన ఈ ట్రస్ట్, అనాథులు, పేదలకు ఆహారం, బస, విద్య వంటి సహాయాలు అందించడంలో ప్రతిబద్ధతతో విస్తృతంగా పనిచేస్తోందని ట్రస్ట్ చైర్మన్ నీలి ఆదిత్య తెలిపారు.

## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**: ఎంపీడీఓ ప్రేమ్ సాగర్**



దుంబ్రిగుడ, నవంబర్ 1, మేజర్ న్యూస్:సమాజ సేవతోపాటు విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంపీడీఓ ప్రేమ్ సాగర్ అన్నారు. మండలంలోని పూలుగుడ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఆవరణలో పీఆర్టీయూ ఆధ్వర్యాన ఉచిత మెగా దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ముందుగా ఆయన రిబ్బన్ తో ప్రారంభించారు. ఆయా చుట్టూ పక్కల గ్రామాల గిరిజనులతోపాటు చిన్నారులు 200మంది పాల్గొని వైద్య పరీక్షలను చేయించుకున్నారు. విశాఖపట్నంలోని దంత వైద్య నిపుణులు ఉచిత పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన సభలో ఆయన మాట్లాడారు. పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి అప్పలరాజు మాట్లాడారు. విధి నిర్వహణతోపాటు సమాజ సేవకు సంఘం కట్టుబడి ఉందన్నారు. ఎంఈఓ 1 సుందర్ రావు ఎంఈఓ2 గెన్ను, పీఆర్టీయూ నాయకులు రమేష్ కుమార్, శ్రీనివాస్, కృష్ణ, లక్ష్మయ్య, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థులు సురక్షితం అధికారుల చర్యలు భేష్



: డాక్టర్ సుంకరి రమణ మూర్తి

**గుర్ల, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** సకాలంలో అధికారులు చర్యలు చేపట్టడంవలన విద్యార్థులు ప్రమాదం నుండి బయట పడ్డారని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సుంకరి రమణమూర్తి అన్నారు. ఇటీవల కే జి బి వి లో దురదృష్టవశాత్తూ షార్ట్ సర్క్యూట్ భయంతో పొగ పీల్చిన ఐదుగురు విద్యార్థులు అస్వస్థత చెందారు. విషయం తెలుసుకున్న ఆయన కూటమి నాయకులు, సీనియర్ జర్నలిస్టులతో కలసి శనివారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు స్పందించి అధికారులను అప్రమత్తం చేసి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించారని కొనియాడారు.కిమిడి రామ్ మల్లిక్ నాయుడు రంగంలోకి దిగి మెరుగైన వైద్యం అందించారన్నారు.కేజి బివి లో కేవలం ఐదుగురు విద్యార్థులు మాత్రమే అస్వస్థతకు గురవగా సురక్షితంగా ఉన్నారన్నారు.ఇక్కడ 30 మంది విద్యార్థులకి కరెంట్ షాక్ కొట్టిందని భయాందోళన చెందే ప్రతిపక్షాల ఆరోపణలు తోసిపుచ్చారు.అనంతరం కలవచర్ల గ్రామంలో ఇటీవల మోంథా తుపాను వల్ల నెలకొరిగిన వరి పంటను పరిశీలించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో,ఉప ముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ముందస్తు చర్యలు చేపట్టడమే తుఫాన సమర్ధవంతంగా ఎదుర్కోవడం జరిగిందన్నారు.తుపాను వల్ల నష్టపోయిన ప్రతీ రైతుకు పరిహారం అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.సీనియర్ జర్నలిస్టులు శెట్టి తవుడు,చందక సూర్యనారాయణ, ఆల్తి శ్రీనివాసరావు, పి.రాజారావు, ఆర్. భాస్కరరావు, టి.లక్ష్మునాయుడు, టి.అసిరప్పుడు,టిడిపి నాయకులు పిన్నింటి రమణ, పి . రాంబాబు, జె.రామకృష్ణ, వై.సంతోష్, బి.కుర్మారావు తదితరులు పాల్గొన్నార.

## ఎన్టీఆర్ భరోసా పథకంతో పేదలకు ఆర్థిక అండ

**బాడంగి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పెంచిన సామాజిక భద్రత పింఛన్లు అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే బేబీ నాయన తెలిపారు. శనివారం మండలంలోని బొత్సవానివలస గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి, దివ్యాంగులు, వితంతువులు, వంటరి మహిళలకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హుడి ఇంటికి పింఛన్లు సమయానికి చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పింఛన్లు అందుకునేలా చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ పిఏ సిఎస్ చైర్మన్లు బొంతు త్రినాధ నాయుడు ఎల్ సత్యం గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**- సీఎంకు మాజీ ఎమ్మెల్యే తనయుల కృతజ్ఞతలు**

**- ఉద్యోగ నియామకంతో సంబరాలు-ప్రేమ విందు**




**అరకులోయ, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ తనయులు సివేరి.అబ్రహం,సివేరి.సురేష్ కుమార్,కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు శనివారం పాలాభిషేకం చేశారు.మావోయిస్టుల దాడిలో మరణించిన నాటి ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడు,స్థానిక మాజీ ఎమ్మెల్యే సివేరి.సోమ కుమారుడు సివేరి.సురేష్ కుమార్ కు రెవెన్యూశాఖలో గ్రేడ్-1 డిప్యూటీ తహసీల్దార్ గా నియమిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల మాజీ ఎమ్మెల్యే నివాస గృహం ప్రాంగణంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గిరిజనులతో కలిసి కుటుంబీకులు సరదా సంతోషాలతో సంబరాలు జరుపుకున్నారు.ఏడేళ్ల క్రితం ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం మాజీ ఎమ్మెల్యే కుమారుడికి జోన్-1లో డైరెక్ట్ గా కారుణ్య నియామకం కింద గ్రేడ్ వన్ డిప్యూటీ తహసీల్దార్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జీవితాంతం రుణపడి ఉంటామని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కుమారులు అబ్రహం,సురేష్ కుమార్ తెలిపారు.2018వ సంవత్సరం,సెప్టెంబర్ 28వ తేదీన నాటి అరకులోయ ఎమ్మెల్యే కిడారి. సర్వేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే,ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడిగా ఉన్న సివేరి. సోమలను మావోయిస్టులు పథకం ప్రకారం అతి దారుణంగా హత్య చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఆ సమయంలో బాధిత గిరిజన కుటుంబాలను పరామర్శించి,ధైర్యాన్ని నూరి పోసిన ముఖ్యమంత్రి చంద్రబాబు,సర్వేశ్వరరావు, సోమ కుమారులకు ప్రభుత్వ ఉద్యోగాలు ప్రకటించి ఓదార్చారు.సర్వేశ్వరరావుకు ఇద్దరు కుమారులు కాగా,పెద్ద కుమారుడు కిడారి.శ్రావణ్ కుమార్ ను రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా నియమించి,చిన్న కుమారుడిని డిప్యూటీ కలెక్టర్ గా నియమించారు.సివేరి. సోమ పెద్ద కుమారుడు సివేరి. అబ్రహంకు ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడిగా అప్పట్లో నియమించారు.మాజీ ఎమ్మెల్యే రెండో కుమారుడు సివేరి.సురేష్ కుమార్ ఎంబీఏ పూర్తి చేసిన నేపథ్యంలో ఆయన్ను రాష్ట్ర ముఖ్యమంత్రి డిప్యూటీ తహశీల్దార్ గా నియమించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉన్నతాధికారులను ఆదేశించారు.కాగా!ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కుమారులు అబ్రహం,సురేష్ కుమార్ లను మాజీ మంత్రి,రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,గిరిజనులు, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులు,గిరిజన స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.

## వైయస్సార్ పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి పని చేయండి

**- ఎంపీపీ ప్రమీల, సన్యాసినయుడు**



**గుర్ల, అక్టోబర్ 31, మేజర్‌న్యూస్:** వైయస్సార్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని ఎంపీపీ పొట్నూరు ప్రమీల,మండల పార్టీ అధ్యక్షులు సన్యాసినాడు సూచించారు. మండల పార్టీ ఉపాధ్యక్షులుగా నూతనంగా నియమితులైన గుజ్జింగివలస గ్రామానికి చెందిన అట్టాడ అప్పలరాజు, చింతలపేట గ్రామానికి చెందిన పతివాడ భాస్కరరావు ఇద్దరు శనివారం పాలవలస గ్రామంలో వారి ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు ఎంపీపీ దంపతులును దుస్సాలవుతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాడానికి పాటుపడాలన్నారు. గ్రామ గ్రామాన పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైసిపి పార్టీ బలపేతమే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు.పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి పనిచేయాలని,మండల ముఖ్య నేతలతో కలుపుకొని పనిచేయాలని సూచించారు.

## పాఠశాలకు అసిస్టెంట్ కలెక్టర్

**- బింపోలు విద్యార్థి మృతిపై ఆరా**

**- సూర్య దినపత్రిక కథనానికి స్పందించిన జిల్లా అధికారులు**

**అనంతగిరి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం బింపోలు ఆశ్రమ పాఠశాలలో ఇటీవల మరణించిన విద్యార్థిని(సమారెడ్డి అంజలి )కి న్యాయం చేయాలని పలువురు గ్రామ ప్రజలు మరియు పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, చేస్తున్న ఆందోళన వలన పత్రికల్లో కథనం వెలువడం జరిగింది. ఈ కథనం ఫై అధికారులు స్పందించి శనివారం నాడు ఆశ్రమ ఉన్నత పాఠశాలకు వెళ్లి హెచ్ ఎమ్ కు వార్డెన్ కు సిబ్బంది కి వాకబు చేయడం జరిగినది. దీనిపై అధికారులు న్యాయ విచారణ చేసి విద్యార్థిని యొక్క తల్లి దండ్రులకు న్యాయం చేసి పాఠశాల సిబ్బంది ఫై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని యొక్క తల్లిదండ్రులు పలువరు వేడుకొనుచున్నారు. న్యాయం గురించి వేచి చూద్దాం.




## ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న ఐసిడిఎస్ సిబ్బంది



**పెదబయలు, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** తుఫాను విపత్తుల సమయంలో నిండు గర్భిణులను అప్రమత్తం చేసి ముందుగానే ఆసుపత్రులకు పత్రికి తరలించి సుఖ ప్రయాసం చేయించిన పెదబయలు ఐసిడిఎస్ సిబ్బందికు సీఎం క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుచంద్రబాబు నాయుడు చేతులు మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. తుఫాను సమయంలో రవాణా వ్యవస్థ స్తంభించినప్పటికీ మారుముల గ్రామాలనుంచి నలుగురు నిండు గర్భిణులను ఆసుపత్రులకు తరలించి సుఖ ప్రహసాలకు కృషి చేశారు. పెదబయలు ఐసిడిఎస్ సిబ్బంది సేవలను గుర్తించి సీఎం ప్రశంస పత్రాలు అందించారు. మారుమూల గ్రామాల నుంచి నిండు గర్భిణులకు తరలింపునకు కీలకపాత్ర పోషించిన వారు ప్రాజెక్టు డైరెక్టర్ జాన్సీరామ్ పడాల్ ఆదేశాలతో సిడిపిఓ జె ప్రవంతి, సూపర్వైజర్లు కే సింహాచలం, ఏం సింహాచలం, పి మంగమ్మ, సమన్యమయంతో వ్యవహరించి నిండు గర్భిణులకు ఆసుపత్రులకు తరలించి సుఖ ప్రవాసాలు చేసినందుకుగాను సీఎం ద్వారా ప్రశంస పత్రాలు అందుకున్నార నీ ప్రొజెక్టర్ డైరెక్టర్ తెలిపారు.

## కాశీబుగ్గ దుర్ఘటనపై దొన్ను దొర దిగ్భ్రాంతి

**అరకులోయ, నవంబరు 1, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా,కాశీబుగ్గ శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో జరిగిన దుర్ఘటనపై ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం రీజనల్ చైర్మన్, అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర శనివారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అరకులోయ నియోజకవర్గం పరిధిలోని ముంచంగిపుట్టు మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన విలేకరులతో శనివారం మాట్లాడారు.శ్రీ వెంకన్న దేవాలయంలో తొక్కిసలాట జరిగి భక్తులు మృతి చెందడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయంలో ఇటువంటి దురదృష్టకరమైన సంఘటనలు జరగడం బాధాకరమన్నారు.బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని దొన్నుదొర తెలిపారు.



## బోధనేతర పనులకు ఒత్తిడి తేవద్దు..



శ్రీకాకుళం, నవంబర్ 1, మేజర్‌న్యూస్: ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డీఈఓ కు ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు శనివారం వినతిపత్రం అందించారు. బోధనేతర పనులు చేయమని అధికారులు తమపై ఒత్తిడి తేవద్దని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని శ్రీకాకుళం డీఈవోకు వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ఫ్యాప్టో చైర్మన్ అండ్ సెక్రెటరీ జనరల్ బమ్మిడి శ్రీరామ మూర్తి, పడాల ప్రతాప్ కుమార్, మిత్ర సంఘాల జిల్లా బాధ్యులు బి వెంకటేశ్వర్లు, సీర రమేష్ బాబు, రామ్మోహన్ గారు, రమణమూర్తి, రామారావు పాల్గొన్నారు.

## ఆలయాల వద్ద భక్తులు జాగ్రత్తలు పాటించాలి

**– భోగాపురం సీఐ దుర్గాప్రసాద్**



భోగాపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్: కార్తీక మాసం పురస్కరించుకొని ఆలయాలు, పిక్నిక్ స్పాట్స్ వద్ద భక్తులు, పర్యాటకులు జాగ్రత్త వహించాలని భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ సూచించారు. ప్రధానంగా శైవక్షేత్రాల వద్ద ప్రతిరోజు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, అలాగే నీటి కొలనుల వద్ద కూడా దీపాలు వెలిగించే మహిళలు జాగ్రత్త వహించాలని కోరారు. జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు కార్తీమాసంలో అధిక సంఖ్యలో భక్తులు శివాలయాలు, ఇతర దేవాలయాలను దర్శించుకొనేందుకు, వన భోజనాలు చేసేందుకు పిక్నిక్ స్పాట్స్ వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు శాఖ వారిచే ముందస్తు చర్యల్లో భాగంగా ఆయా ప్రాంతాల వద్ద బందోబస్తు ఏర్పాటు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులను తమ పిల్లలను నదులు, సముద్రాలు, జలాపాతాల వద్ద విడిచిపెట్టవద్దని, ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు వారి సూచనలను పాటించాలన్నారు. పోలీసుల సహాయం కోసం, పోలీసులకు సమాచారాను అందించేందుకు డయల్ 100/112 లకు ఫోను చేయాలన్నారు.

## గూడెపువలస కృష్ణరాజు చెరువు ఆక్రమణపై ఫిర్యాదు



భోగాపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్: భోగాపురంలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు పుట్టగొడుగుల్లా లేస్తున్నాయి. సెంటు భూమి లక్షల్లో పలకడంతో ఎక్కడైతే అనుకూలంగా ఉందో దానిని బట్టి కబ్జాకు పాల్పడుతున్నారు. గూడపువలస రెవెన్యూ పరిధిలో కృష్ణరాజు చెరువు ఆక్రమణకు గురైనట్లు స్థానిక రైతులే ఆరోపిస్తున్నారు. సమీపంలో ఉండే ఓ వ్యక్తి సుమారు అరఎకరానికి పైగా చెరువుని కప్పి వేసి ఆక్రమించుకున్నట్లు రైతుల ఆరోపణలో స్పష్టమవుతుంది. దర్జాగా చెరువు స్థలంలో ఉండే చెట్లను సైతం జెసిబి తో తొలగించి చదును చేయడంతో బండారం బయటపడింది. ఇదే విషయాన్ని సమీప రైతులు కే శ్రీనివాసరెడ్డి, చల్ల నరసింహ, కే లక్ష్మణరెడ్డి గ్రామ విఆర్ఓ వార్దేవికి ఫిర్యాదు చేయగా ఆక్రమణకు సంబంధించి ఫిర్యాదు తమ దృష్టికి వచ్చిందని తక్షణమే చర్యలు తీసుకునేందుకు వెనకాడేది లేదని ఆమె తెలిపారు.

## సబ్ జూనియర్ కబాడి జట్ల ఎంపిక

అనకాపల్లి, నవంబర్ 1, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ కబాడి పోటీల్లో పాల్గొనే అనకాపల్లి జిల్లా జట్ల ఎంపిక నవంబర్ 2 వ తేది మధ్యాహ్నం 2 గం?కు తుమ్మపాల క్రీడా మండలి మైదానం నందు నిర్వహించడం జరుగుతుందని అనకాపల్లి జిల్లా కబాడి అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె. శాంతకుమారి, దాడి శ్యామ్ ప్రసాదులు ఒక ప్రకటనలో తెలియజేసారు. కబాడి రాష్ట్రస్థాయి పోటీలు నవంబర్ 7 నుండి 9 వరకు కర్నూలులో జరిగే పోటీలలో పాల్గొంటారని, ఎంపికకు పాల్గొనే క్రీడాకారులు డిసెంబర్ 1, 2009 తరువాత జన్మించి ఉండాలని, బాలురు 60 కేజీలు, బాలికలు 55 కేజీల బరువుకు మించి ఉండరాదని అన్నారు. మరిన్ని వివరాలకు తుమ్మపాల వ్యాయను ఉపాధ్యాయుడు పీలా వీరునాయుడు సెల్- 9963299492 ను సంప్రదించాలని శామ్ ప్రసాద్ తెలియజేసారు.

## బాడంగి మెయిన్ రోడ్డు గుంతలో ఇరుక్కుపోయిన వ్యాన్



బాడంగి, నవంబర్ 1, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని బాడంగి మెయిన్ రోడ్ దుస్థితి మరోసారి బయటపడింది. శనివారం రాత్రి 8 గంటల సమయంలోస్క్రాప్ లోడ్‌తో రామభద్రపురం వైపు వెళ్తున్న అశోక్ లేలాండ్ వ్యాన్ రహదారి మధ్యలో ఉన్న లోతైన గుంతలో ఇరుక్కుపోవడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సుమారుగాగత 4 సంవత్సరాలుగా ఈ ప్రధాన రహదారి మరమ్మత్తులు లేక గుంతలతో నిండిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడు రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న ఈ రహదారిని తక్షణం ఫోర్‌లైన్‌గా అభివృద్ధి చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## కార్తీక ఏకాదశి ప్రత్యేక పూజలు



దత్తిరాజేరు, నవంబర్ 1, మేజర్‌న్యూస్: కార్తీక శుద్ధ ఏకాదశి పురస్కరించుకొని మండలంలోని అనేక గ్రామాల శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వింధ్య వాసి, దత్తి గ్రామాలలో వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు కందాడ కృష్ణమాచార్య ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశి నాడు శ్రీమహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్లి కార్తీక మాసంలో వచ్చే తొలిఈ ఏకాదశి రోజున మేల్కొనడం జరుగుతుంది కావున ఈ పర్వదినాన్ని శుభప్రదంగా పరిగనిస్తారన్నారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాలలో చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా మీట్ కు ఎంపికైన అథ్లెటిక్స్

బొబ్బిలి, నవంబర్ 01, మేజర్‌న్యూస్: బొబ్బిలి ఏపీ ఆర్ ఎస్ పాఠశాలలో డివిజన్ లెవెల్ అథ్లెటిక్స్ కాంపిటీషన్స్ జరిగినవి ఏడు మండలాల నుంచి సుమారుగా 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 100 మీటర్లు, 200 మీటర్లు, 800 మీటర్లు జావిలిన్ షాట్ పట్ లాంగ్ జంప్ హైజామ్ ఈవెంట్లో డివిజనల్ లెవెల్ లో క్రీడాకారులు ఎంపిక చేసి జిల్లా మీట్ కు సెలక్షన్ చేయడం జరిగినది . ఈ సెలక్షన్స్ లో ఏడు మండలాల నుంచి వ్యాయామ ఉపాధ్యాయులు అప్పలనాయుడు, కిషోర్ తవిటి నాయుడు మొదలు పాల్గొన్నారు. ఈ మేరకు శనివారం ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి ఎంపికలకు అర్హత సాధించుతారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంఈఓ వాసుదేవరావు, అలాగే స్థానిక ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఇంచార్జ్ ఎన్ వెంకట నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయడం జరిగింది.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వైఎస్ఆర్‌సీపీ తీవ్ర వ్యతిరేకత



దుంబ్రిగుడ, నవంబర్ 1, మేజర్‌న్యూస్: తెలుగుదేశం కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆదేశాల మేరకు దుంబ్రిగుడ మండలంలోని కంద్రుం గ్రామ పంచాయితీలో స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయకులతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా కంద్రుం గ్రామ పంచాయితీ ప్రజలతో సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్‌సీపీ దుంబ్రిగుడ మండల అధ్యక్షుడు పాంగి పరశు రాం, వైఎస్ఆర్‌సీపీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కిముడు హరి, వైస్ ఎంపిపి శెట్టి ఆనందరావు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పాంగి పరశురాం మాట్లాడుతూ, వైద్య విద్యతో రాజకీయం చేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా డబ్బుతో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించడం ప్రజాహిత విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలు స్థాపించాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజ్ ఉండాలనే మా నాయకుడు వైఎస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి సంకల్పం సాధరణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కానీ, నేడు చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఆ లక్ష్యాన్ని తారుమారు చేస్తూ, ప్రజల కలల ప్రాజెక్టును ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అందిస్తోందని, ఇది రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్టే అని విమర్శించారు. మన గిరిజన ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో మెరుగైన వైద్య సేవల కోసం ఒక మెడికల్ కళాశాలను మంజూరు చేసి ప్రారంభించారని, దీన్ని చంద్రబాబు కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేయాలని చూడడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కిముడు హరి, వైస్ ఎంపిపి శెట్టి ఆనందరావు, పంచాయితీ అధ్యక్షుడు పాంగి శోభన్ బాబు, నాయకులు ముత్తెం వినోద్, వంతాల గురునాయుడు, తాంగుల పట్నాయక్, గోపి, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత బాబురావు పింఛన్ల పంపిణీ



అరకులోయ, నవంబరు 1, మేజర్‌న్యూస్: అరకులోయ మండలంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ గిరిజన యువ నాయకుడు శెట్టి.బాబురావు శనివారం పింఛన్లు పంపిణీ చేశారు.కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నాయకుడు కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ గిరిజన యువ నాయకుడు శెట్టి.బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ గా విజయవంతం అయిందన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న నిరుపేద ప్రజలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల ఒకటో తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఆయన తెలిపారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే ప్రతినెల రాష్ట్రంలోని ఒక నియోజకవర్గంలో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పేదల కష్టాలు తీరుస్తున్నారని ఆయన చెప్పారు.ఎక్కడ లేని విధంగా వికలాంగులు,వితంతువులు, ఒంటరి మహిళలకు,సికిల్ సెల్ ఎనీమియా రోగులకు, పెరాలసిస్ తో బాధపడుతున్న వారికి ప్రతి నెల పింఛన్లు మంజూరు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని శెట్టి. బాబురావు పేర్కొన్నారు.

# అక్రమ నిర్మాణానికి ఏసీపీ అండ

- సిఫార్సులతో అక్రమ నిర్మాణాలు
- నిబంధనలకు తూట్లు కుర్చీలకు పరిమితం అవుతున్న అధికారులు



**మురళినగర్, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగరపాలక సంస్థ 5వ విభాగం పరిధి 51 వ వార్డు మాధవధార ఉడాకాలనీలో సచివాలయం సంఖ్య 286 పరిధిలో అనుమతులకు విరుద్ధంగా అనధిక నిర్మాణం జరిగింది ఈ నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఇప్పటికే జోన్5 అనేకమైన అక్రమ నిర్మాణాలు జరిగి ఉన్నాయి రోజుకో అక్రమ నిర్మాణం పుట్టకొక్కుల పుట్టుకొస్తూ జనవాసాల మధ్య నిర్దిష్టమైన జనసంఖ్య కన్నా అధిక సంఖ్యలో అనధికారిక అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారు ఈ నిర్మాణాలకు ప్రభుత్వానికి సంబంధిత ప్రణాళిక విభాగానికి ఎటువంటి ఫీజులు చెల్లించకుండానే నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు ద్వారా జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు పైగా వీటి ద్వారా అనేకమైన వనరులను స్థానికులు నష్టపోతున్నారు త్రాగునీటి సమస్య మురుగు కాలవలా సమస్యలు కరెంటు సమస్యలు మొదలగు సమస్యల ద్వారా ప్రజల ఇబ్బంది పడుతున్నారు లైన్ డిపార్ట్మెంట్ కి ఫిర్యాదులు ఇచ్చి ఎన్ని నోటీసులు ఇచ్చినప్పటికిని అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు సంబంధిత అధికారులు విఫలమవుతున్నారని చెప్పవచ్చు అక్రమ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ ఏసీపీ తిరుపతిరావు ఇంతవరకు ఎటువంటి స్పందన ఇవ్వలేకపోయారు ఈయన మౌనం వెనుక ఈయన సహకారం ఉందన్న అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు ఈ నిర్మాణంనికి నాయకులు,ప్రభుత్వం ఉద్యోగంలో ఉంటున్న వ్యక్తులు ఈ అక్రమ నిర్మాణం నిర్మిస్తున్నారని స్థానికులు తెలియపరుస్తున్నారు నిర్మాణం పై జీవీఎంసీ కమిషనర్ స్పందించి నిర్మాణం యొక్క ప్లాన్ పరిశీలించి తగు చర్యలు తీసుకోగలరని సహకరించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటారని స్థానికులు జీవీఎంసీ కమిషనర్ను డిమాండ్ చేస్తున్నారు.

## తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**పద్మనాభం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం మొంథా తుఫాన్ వల్ల పూర్తిగా నష్టపోయిన మండలంలోని పొట్నూరు రెడ్డిపల్లి పద్మనాభం పంచాయతీలకు చెందిన బాధితులకు మండల టిడిపి నాయకులు మండల తహసిల్దార్ సమక్షంలో నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో తుఫాను ప్రభావం వల్ల ప్రాణా నష్టం జరగకపోయినప్పటికీ కొందరికి రోజువారి దినసరి వేతనంతో బతుకుతున్న కుటుంబాలు వరద బాధితులుగా మిగిలిపోయారని అటువంటి వారిని గుర్తించి కూటమి ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో ఈ నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ కాకర ఆనందరావు, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు కాళ్ల నగేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ మజ్జి నందీశ్వరరావు, ఇతర నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ఎఫెక్ట్



- వరుణుడు కన్నెర్ర.. - మార్కెట్ వెల వెల..
- కాంట్రాక్టర్లు లబోదిబో....

**ఆనందపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్రకే అతి పెద్ద మార్కెట్ గా చెప్పుకున్నటువంటి వేములవలస శ్రీ మహాత్మా గాంధీ డైలీ పువ్వులు మార్కెట్ ప్రస్తుత పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది.గత వారం రోజులుగా తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రైతన్నలు , ఆశీలు కాంట్రాక్టర్లు తీవ్రంగా నష్టపోయారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం రైతులు వారు పండించిన పువ్వులు కాయగూరలు మార్కెట్కు తెచ్చి క్రయవిక్రయాలు చేసుకొని ఉండేవారు అయితే గత వారం రోజుల నుంచి తుఫాన్ ప్రభావం వలన రైతుల పంటలు తీవ్రంగా నష్టపోయి మార్కెట్కు సరుకు తీసుకురాలేని పరిస్థితి అయితే ఏర్పడింది. మార్కెట్లో పువ్వులు కాయగూరలు లేకపోవడం క్రయవిక్రయాలు జరగకపోవడం ఇవన్నీ కూడా మార్కెట్ ఆసీలు కాంట్రాక్టర్ దక్కించుకున్న వారికి కోలుకోలేని దెబ్బ, లక్షల్లో కాంట్రాక్టర్ దక్కించుకొని వసూలు చేసి పంచాయతీకి జమ చేయవలసిన నిధులు అన్నీ కూడా మార్కెట్ బాగుంటేనే వసూలు ద్వారా జమ చేయాల్సి ఉంటుంది అటువంటిది వారం రోజుల నుంచి రోజుకి 2 వేల రూపాయలు చొప్పున మాత్రమే వసూలు అవుతుందని , వసూలు జమ చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు దానికి తోడు సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందని మరల రైతు మార్కెట్లోకి సరుకులు తేవాలంటే సుమారు కొన్ని రోజులు సమయం పడుతుందని అప్పుడు వరకు మార్కెట్ పనితీరు ఇలా ఉండడం ఇవన్నీ కూడా కాంట్రాక్టర్లకు కోలుకోలేని దెబ్బగా చెబుతున్నారు. మార్కెట్ను నమ్ముకుని ఆధారిత కుటుంబాలు అన్నీ కూడా తుఫాను ప్రభావం వలన తీవ్ర నష్టాలు చవిచూస్తున్నాయని, దాంతోపాటు స్థానిక సరుకులు లేని నేపథ్యంలో బయట నుండి సరుకు తెప్పించుకొని బయట వ్యాపారస్తులు అధిక ధరలకు క్రయవిక్రయాలు చేయడం వల్ల రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుపు చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితులు ఇబ్బందులు దృష్ట్యా ప్రభుత్వం, అధికారులు కాంట్రాక్టర్ సమస్యలను పరిష్కరించాలని వేములవలస మహాత్మా గాంధీ డైలీ పువ్వులు మార్కెట్ కాంట్రాక్టర్ పతివాడ. పుష్పలత విజ్ఞప్తి చేశారు.

## 13 వ వార్డు లో పెన్షన్లు అందజేత

- జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, కార్పొరేటర్ కెల్లా సునీత



**ఆరిలోవ, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు శ్రీకృష్ణాపురంలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు స్థానిక కూటమి నాయకులు సచివాలయం సెక్రటరీలు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి తో కలిసి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పెన్షన్లు అందజేశారు. అనంతరరో స్థానిక నాయకులు జోనల్ కమిషనర్, కార్పొరేటర్ కి శ్రీకృష్ణాపురం స్మశాన వాటికలో మొక్కలు విపరీతంగా పెరిగాయని వాటిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు . వెంటనే స్పందించి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కన్న, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# గీతం మెడికల్ కాలేజీలో ఏపీ ఐఆర్ఐఏ రాష్ట్ర రేడియాలజీ సదస్సు ఘనంగా ప్రారంభం



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలోని గీతం మెడికల్ కాలేజీ జి ఐ ఏం ఎస్ ఆర్ లో ఇండియన్ రేడియాలజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ ఐ ఆర్ ఐ ఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సు శనివారం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్రం నలుమూలల నుంచి 600 మందికి పైగా రేడియాలజిస్టులు, అధ్యాపకులు పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సుకు ముఖ్య అతిథిగా రేడియాలజిస్టు పార్లమెంట్ సభ్యుడు డా. శబరి బైరెడ్డి పాల్గొనగా, చిన్మయ విశ్వ విద్యాపీఠ్ మేనేజింగ్ ట్రస్టీ డా. ముక్కమాల అప్పారావు మరియు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డా. శ్రీహరి రావు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. రాజు శర్మ (హెడ్ ఆఫ్ రేడియాలజీ, ఏ ఐ ఐ ఏం ఎస్ ఏ , న్యూ ఢిల్లీ ప్రతిష్ఠాత్మక కాకర్ల సుబ్బారావు స్వర్ణ పతకం, డా. ఎ.వై. లక్ష్మి, ఎస్వీఐఎంఎస్, తిరుపతి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, డా. కె. సుషేన్ కుమార్ గారికి డా. జి.వి. మోహన్ ప్రసాద్ గోల్డ్ మెడల్ (బెస్ట్ యంగ్ అచీవర్) ప్రదానం చేశారు. విజయవాడకు చెందిన డా. వి.ఎన్. వరప్రసాద్ ఇటీవల ఏషియన్ మస్కులోస్కెలెటల్ సొసైటీ అధ్యక్షుడిగా ఎంపిక కావడంతో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా డా. శబరి బైరెడ్డి దేశవ్యాప్తంగా రేడియాలజిస్టుల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ప్రారంభించబడనున్నట్లు ప్రకటించారు. డా. ముక్కమాల అప్పారావు గారు రేడియాలజీలో కృత్రిమ మేధస్సు ఏ ఐ , ఆగ్మెంటెడ్ ఇంటెలిజెన్స్ వినియోగం రాబోయే దశాబ్దాన్ని ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. గీతం ప్రో వైస్ ఛాన్సలర్ డా. గీతాంజలి బట్నమనే గారు రేడియాలజిస్టులను స్వాగతిస్తూ, నిన్న జరిగిన ఫీటల్ సిమ్యులేషన్ వర్క్‌షాప్ వంటి శిక్షణా కార్యక్రమాలు వైద్య నైపుణ్యాల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ఈ సదస్సును ఏపీ ఐఆర్ఐఏ అధ్యక్షుడు మరియు నిర్వాహక కార్యదర్శి డా. వి. సురేష్ ఆధ్వర్యంలో, ఏపీ ఐఆర్ఐఏ సెక్రటరీ డా. ఉమమహేశ్వర రెడ్డి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. విశాఖ రేడియాలజీ బృందం డా. బుజ్జిబాబు (హెచ్.ఓ.డి., కేజీహెచ్), ప్రొఫెసర్ ఉమమహేశ్వరరావు, డా. వర్మ (హెచ్.ఓ.డి., అపోలో ఆసుపత్రులు) ఈ కార్యక్రమాన్ని సమన్వయంగా నిర్వహించారు.

## సోంబాబు మరణం తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు



**పాలకొండ, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మండలం లుంబురు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాజకీయంలో అజాతశత్రువుగా అందరిని ఆప్యాయంగా పలకరించే మంచి మనసున్న వ్యక్తిగా సర్పంచ్ గా ఎంపీటీసీగా నీటి సంఘం అధ్యక్షులు గా వివిధ హోదాల్లో పనిచేసినటువంటి లుంబూరు గ్రామంలో ప్రజలకు విశేష సేవలు అందించిన కీ"శే" రౌతు స్వామి బాబు అకాల మరణంతో తెలుగుదేశం ,పార్టీకి తీరని లోటు అని రాజాం నియోజకవర్గం సీనియర్ టిడిపి నాయకులు మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు, మాజీ జెడ్పిటిసి ఎన్ని రాజు మాజీ నీటి సంఘం అధ్యక్షులు మజ్జి జయశంకర్ రౌతు స్వామి బాబు తో ఉన్న అనుభవాలు గుర్తు చేసుకున్నారు. రౌతు స్వామి బాబు వారి స్వగ్రామం లుంబూరు గ్రామం వారి గృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి పవిత్ర ఆత్మకి శాంతి కలగాలని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రౌడీలు క్రమశిక్షణ తో ఉండాలి..



**: పెందుర్తి సీఐ కెవి సతీష్**

**- 22 మంది రౌడీ షీటర్ల ను మేజిస్ట్రేట్ ముందు బైండవర్**

**పెందుర్తి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో చట్టం మరియు శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలు ఎటువంటి ఆందోళన లేకుండా జీవించేందుకు, పెందుర్తి సీఐ కెవి సతీష్ కుమార్ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు కనబరుస్తున్నారు. ఈ క్రమంలో,రౌడీ షీట్లు తెరిచిన వ్యక్తులు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు, హింసాత్మక చర్యలు లేదా ప్రజా శాంతి భంగం కలిగించే పనులలో పాల్గొనకుండా మంచి ప్రవర్తనతో ఉండేలా బౌండోవర్ ప్రక్రియ (బైండవర్ ఫర్ గుడ్ బేవయర్ ) అమలులోకి తెచ్చారు. ఇప్పటి వరకు మొత్తం 22 మంది రౌడీ షీట్ దారులను,పెందుర్తి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ శ్రీ ఐ.వెంకట అప్పారావు సమక్షంలో హాజరుపరిచి,వారిపై బౌండోవర్ చర్యలు తీసుకున్నారు. తదనుగుణంగా, మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ మరియు తహసీల్దార్ వారికి ఆరు నెలలపాటు మంచి ప్రవర్తనతో ఉండాలని ఆదేశించి, ఆ ఆదేశాలను లంఘిస్తే రూ. 3,00,000/- (మూడు లక్షలు) ప్రభుత్వ ఖజానాకు జరిమానాగా చెల్లించాల్సిందిగా బౌండోవర్ బాండ్‌లపై సంతకాలు తీసుకున్నారు.

# పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

**- ఎంపీడీవో, ఎన్ అర్జునరావు**



**మక్కువ, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూచించారు. శనివారం నాడు మండలంలో కాశీపట్నం లో గల రెండు అంగన్వాడీలను, ములక్కాయ వలస లో గల ఎలిమెంటరీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అంగన్వాడి టీచర్లకు, పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలు అనారోగ్యానికి గురైతే తక్షణమే స్పందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా అంగనవాడి కేంద్రాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో సరుకుల నిలవలను పరిశీలించారు. పిల్లల హాజరు పట్టికను పరిశీలించి ,పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నది లేనది పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు డిప్యూటీ ఎంపీడీవో, ఎన్ సూర్యనారాయణ, అంగన్వాడీ సూపరవైజర్ రాజశ్రీ,పంచాయతీ కార్యదర్శి, ఏ ఎన్ ఎం తదితరులు పాల్గొన్నారు. కార్యదర్శి, ఏ.ఎన్.ఎం పాల్గొన్నారు.

# మన్యం ఉత్పత్తులను ప్రోత్సహించాలి

**మన్యం కేఫ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ చంద్ర**




**పార్వతీపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లాలో పండించే ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర అన్నారు. శనివారం స్థానిక ఐటిడిఎ పెట్రోల్ బంక్ వద్ద జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సమాఖ్య సంఘం ఏర్పాటు చేసిన కేఫ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన్యం ఉత్పత్తులు నాణ్యమైనవని అన్నారు. మన్యం కేఫ్ ద్వారా స్థానిక గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయని, స్థానిక పంటలు, ఆహార పదార్థాలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి సుధారాణి, కొప్పల వెలమ డైరెక్టర్ గొట్టపు వెంకట నాయుడు, గిరిజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...108 చే సామూహిక వ్రతాలు

**- 2000 మందికి మహా అన్నదాన కార్యక్రమం**

**- 400 మంది పేదలకు వస్త్రాలు పంపిణీ**

**- కార్తీక పర్వదినాన ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ చేపట్టిన బృహత్తర కార్యక్రమం**



**మక్కువ, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం పర్వదినం వేళ.., ఏకాదశి పుణ్య దినాన్ని పురస్కరించుకొని పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం, వెంకట భైరపురం గ్రామంలో గల ఎమ్మెస్సార్ ఫౌండేషన్ (మరడ శ్రీనివాసరావు ఫౌండేషన్) ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం జరిగింది. ఎమ్మెస్సార్ ఫౌండేషన్ అధినేత మరడ శ్రీనివాసరావు ,ఆయన సతీమణి గ్రామ సర్పంచ్ మరడ వెంకటరత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ బృహత్తర పుణ్య కార్యక్రమానికి వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. శనివారం నాడు వెంకటభైరిపురంలో గల శ్రీ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో 108 మంది దంపతులతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తిశ్రద్ధలతో , అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుమారు 2000 మంది కి మహాన్నదానం నిర్వహించారు. అంతేగాక సుమారుగా 400 మందికి పేదలకు వస్త్రధాన కార్యక్రమం లో భాగంగా ఎమ్మెస్సార్ ఫౌండేషన్ అధినేత మరడ శ్రీనివాసరావు సతీమణి మరడ వెంకటరత్నం చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. కన్నుల పండుగ జరిగిన ఈ కార్యక్రమానికి వెంకట భైరపురం గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మరడ నారాయణరావు స్వామితో పాటు వారి శిష్యులు సుమారు 40 మంది అయ్యప్ప స్వాములు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

# మేధా దక్షిణామూర్తి పీఠం జిల్లాకి గర్వకారణం

**- నియోజకవర్గం ఎమ్మెల్యే విజయచంద్ర**



**పార్వతీపురం, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** మేథా దక్షిణామూర్తి పీఠం జిల్లాకే గర్వకారణమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనేల విజయచంద్ర అన్నారు. శనివారం మురపాక కాళీ దాసు స్వామి ఆధ్వర్యంలో సర్వమంగళ పీఠం లో జరుగుతున్న శ్రీ మేథా దక్షిణామూర్తి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరమశివుని ఆది అవతారమైన మేథా దక్షిణామూర్తి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఉత్తరాంధ్రలోనే మొదటిసారని, దక్షిణామూర్తి అనుగ్రహంతో జిల్లాలోని ప్రజలు మేధాసంపత్తులై విజ్ఞానంతో వ్యవహరించి జీవితాలను సుసంపన్నం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ముందుగా ఆలయ నిర్వాహకులు కాళిదాసు స్వామి వైదిక ఆచారాల ప్రకారం స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ పార్కు ఆవరణలోని షాపులు వేలం

**- మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు**

**- మహిళా సంఘాల సభ్యులకు కేటాయింపు...ఏపీఎం అప్పలనాయుడు**



**గరుగుబిల్లి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఆదే శాల మేరకు తోటపల్లి కుడిమట్టికట్ట వద్ద పార్వతీపురం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని ఐటీడీఏ పార్కు వద్ద ఉన్న షాపులకు సంబంధించి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శనివారం పార్వతిపురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) అధికారుల ఆధ్వర్యంలో వేలం వేయడం జరిగిందని మండల వెలు గు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయు డు వెల్లడించారు. ఐ టి డి ఏ పార్కు వద్ద ఉన్న షాపులను మండల పరిధిలోని మహిళా సంఘాలకు నాలుగు షాపులను కేటాయించడం జరిగిందని ఏ పి ఎం అప్పలనాయు డు పేర్కొన్నారు. ఈమేరకు మహిళా సంఘాలకు కేటాయించిన నాలుగు షాపులకు సంబంధించి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డీపీఎం శిష్టు శ్రీరాములు, సుంకి గ్రామపంచాయతీ సర్పంచ్ కరణం రవీంద్ర ,ఏవో శ్రీను వాసరావు ఆధ్వర్యంలో వేలం వేయ డం జరిగిందన్నారు. నాలుగు షాపుల కు సంబంధించి నిర్వహించిన వేలం పాటలో 12 మంది పాల్గొనడం జరిగిందన్నారు. ఈవేలం పాటలో ఎస్ టి లకు రెండు, ఎస్ సి లకు ఒకటి, బి సి (బి) కి సంబంధించి ఒకరు వేలం పాటలో పాడుకోవడం జరిగిం దని ఏపీఎం అప్పలనాయుడు తెలి పారు. ఈ వేలం పాటలో పాల్గొన్న పాటదారులలో అధికంగా పాడిన వారికి షాపులను కేటాయించడం జరిగింద న్నారు. ఈకార్యక్రమంలో వెలుగు సీసీలు చందాన తిరుపతి రావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్,కోటిపల్లి మరియ దాసు ,అకౌంటెంట్ ఉడమల శాంతి కుమారి, కంప్యూటర్ ఆపరేటర్ కొప్పర రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏపీఎం అప్పలనా యుడు మాట్లాడుతూ పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు ఐటి డిఏ పార్కు వద్ద ఉన్న షాపులను వేలం వేయడం జరిగిందని పేర్కొ న్నారు.

# భక్తులు తో అలరాడిన శ్రీనివాస్ ఆలయం

**సీతంపేట, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** సీతంపేటలో వేంచే సియున్న శ్రీ శ్రీ శ్రీ శ్రీనివాసుని ఆలయం శనివారం భక్తులుతో అలరాడింది. కార్తీక మాసం, ఏకాదశి,అబాలగోపాలం తన్వయం శనివారం కావడంతో భక్తులు తో కిట కిట లడింది. సీతంపేట, పాలకొండ, కొత్తూరు,, భామిని, వీరఘట్టం మండలాలు నుండి పెద్ద ఎత్తు న భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రతి నిధులు బాల చెందర్, రెడ్డప్ప, అంజి, ఆలయ పురోహితులు గౌతమ్, హర్ష వర్ధన్, జగదీష్, ఎంగి త లు పూజలు నిర్వహించారు.

# తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంకు పోటెత్తిన భక్తజనం

**– ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**– దేవస్థానం ఈ ఓ బండ్లమూడి శ్రీనివాస్**



**గరుగుబిల్లి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలో వేంచేసియున్న స్వయం భు ఉత్తరాంధ్ర తిరుపతిగా పేరుగాం చిన శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా వేలాదిమంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కార్తీకమాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారికి ఉదయం సుప్రభాతసేవ, అభిషేక ములు, తదితర పూజా కార్యక్రమా లు జరిగాయి. అనంతరం భక్తులకు సర్వదర్శనముకు అనుమతించారు. భక్తులు ముందుగా తలనీలాలు సమర్పించుకొని శ్రీవిఘ్నేశ్వర స్వామిని, అభయాంజనేయస్వామిని, శ్రీసరస్వతిదేవిని దర్శించుకున్న అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నా రు. భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేలా భారీ క్యూలై న్లు, త్రాగునీటి సదుపాయంను దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ పర్యవేక్షణలో చేపట్టారు. సుమారు ఎనిమిది వేల మంది భక్తులు స్వామివారిని దర్శిం చుకున్నారు. భక్తులకు టి టి డి ఎస్ టి ట్రస్టు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్ పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో తోటపల్లి టెంపుల్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకు లు డాక్టర్ డొల్లు పారినాయుడు, మార్కొండ పకీరునాయుడు, మొనంగి ప్రకాష్ రావు, తామడ దుర్గారావు, మార్కొండ వాసుదేవ రావు, సంభంగి సత్యం మాస్టారు, మార్కొండ గౌరునాయుడు, సుమారు 200 మంది శ్రీవారి సేవ కులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

**– మొంథా తుఫాన్ తో రైతులకు తీవ్ర పంట నష్టం**
**– జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు,వైకాపా కన్వీనర్ అచ్యుతరావులు – క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి రైతులకు న్యాయం చేయాలి – రైతులకు జరిగిన నష్టంపై సమగ్ర నివేదిక అందజేయాలి**

**గరుగుబిల్లి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మోందా తుఫాన్ తీవ్రతకు వరి పంటలుతో పాటు కాయ గూరల పంటలు నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరాలు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం స్థానిక విలేకరులతో మాట్లా డారు. తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు నీటి ఉధృతి వల్ల వరి పంటలు నీటి ముంపు నకు గురై ఎందుకు పనికి రాకుండా పాడయ్యాయని వెల్లడించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపించి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. తుఫాన్ నేపథ్యంలో పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వం ఇన్ ఫుట్ సబ్సిడీ అందజేయాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో సంభవించిన మూడు తుఫానుల సమయంలో రైతులకు పెద్ద మొత్తంలో పరిహారం అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడుతో పాటు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి



అచ్యుతరావులు గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో పంట నష్టం గురైన రైతుల ప్రతి ఒక్క పేరును వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలని తెలిపారు. అదే విధంగా ఆయా గ్రామాలలో మరికొద్ది రోజుల్లో వరి పంట చేతికి అందుతుందనుకున్న సమయంలో తుఫాన్ కారణంగా వీచిన గాలులకు వరి పంటలు నేలమట్టమ య్యాయని దీంతో ధాన్యం రంగు మారే అవకాశం ఉందన్నారు. ఈమేరకు పాడైన ధాన్యమును ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పంటలు చేతికందుతున్న సమయంలో తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు పంటలు పాడవడంతో రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం పంట నష్టాలకు గురైన రైతులకు ఆదుకోవాలని జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు, వైకాపా కన్వీనర్ అచ్యుతరావులు తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

**– ఐదవ వార్డ్ లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో కార్పొరేటర్ మొల్లి హేమలత**



**మధురవాడ, నవంబర్ 01, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమ కోసమే నిత్యం పాటుపడుతుందని ఐదవ వార్డ్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో భాగంగ ఆమె గాంధీనగర్, శివశక్తి నగర్ కాలనీలలో గల లబ్ధిదారుల ఇంటికి నేరుగా వెళ్ళి పించినీలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసమే ఆలోచిస్తూ ఉంటారని, దానికోసం అనేక ప్రణాళికలు రచించారని, అందులో భాగంగానే రాష్ట్రానికి వేల కోట్లు పెట్టుబడులు వరదల వస్తున్నాయని, ప్రపంచంలోనే ఐటీ సంస్థలలో గల గొప్పది అయినటువంటి గూగుల్ సంస్థ అమెరికా తర్వాత బయట దేశంలో ఒక్క భారత్ లో గల విశాఖలోనే వేల కోట్లు పెట్టుబడి పెట్టి లక్షల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇచ్చేలా రూపకల్పన చేస్తుందంటే అది కూటమి ప్రభుత్వ నరేంద్ర మోడీ, చంద్రబాబునాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ శ్రమ ఫలితం అని, ఇది ప్రతి ఒక్కరు హర్షించదగ్గ విషయమని, ఇందుకుగాను కూటమి ప్రభుత్వానికి స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. స్థానిక భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సహకారంతో 5వ వార్డులో అనేక అభివృద్ధి పనులు చేయగలుగుతున్నామని, ముఖ్యంగా మాస్టర్ ప్లాన్ రోడ్లు పనులు చక చక జరుగుతున్నాయని, కొండవాలు ప్రాంతాలలో తుఫాన్ ప్రభావిత కాలనీలలో రక్షణ చర్య నిమిత్తం రక్షణ గోడలు నిర్మించుటకై చర్యలు చేపట్టడం జరుగుతుందని, వార్డులో మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా ముందుకు వెళు తున్నామని ఆమె అన్నారు. అలాగే వృద్ధాప్య వితంతు వికలాంగు ల కొత్త పెన్షన్లు తొందరలోనే ప్రభుత్వం మంజూరు చేస్తుందని అలాగే ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందించడం జరుగుతుందని సమర్ధుడు నాయకుడైతే రాష్ట్రం అభివృద్ధిలో సంక్షేమంలో పరుగులు పెడుతుందని అనటానికి ఇదే నిదర్శనమని కార్పొరేటర్ హేమలత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శిలు, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్య ప్రవేటికరణపై సంతకాల సేకరణ

**– జడ్పీవైస్ ఛైర్మన్ బాపూజీ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం**
**– మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణపై ప్రజా ఉద్యమం**
**– మండల వైకాపా కన్వీనర్ అచ్యుతరావు**

**గరుగుబిల్లి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పేదలకు ఉచితంగా నాణ్య మైన వైద్యాన్ని...అదే విధంగావైద్య విద్యను వైద్య విద్య ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యు లు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కోటి సంతకాల ఉద్యమంలో భాగముగా సంతకాల సేకరణ కార్యక్రమంను చేపడు తున్నా మని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు అన్నారు. మండల పరిధి లోని రావివలస గ్రామంలో శనివారం వైద్య విద్య ప్రవేటికరణపై సంతకాల



సేకరణ కార్యక్రమమును చేపట్టారు. ఈసందర్భంగా ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు మాట్లాడు వైద్య విద్యను అందు బాటులోకి తీసుకు రావాలన్న లక్ష్యంతో మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుడితే ప్రస్తుత ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రైవేటీకరణ ద్వారా వాటిని పేదలకు దూరం చేస్తున్నారని పేర్కొన్నారు. పేదలకు అన్యాయం జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు పేర్కొన్నారు. ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వల్ల జరిగిన నష్టాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వివరిస్తూ వారి నుంచే సంతకాలు సేకరించడం జరుగుతుందని వెల్లడించారు. మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుత రావు మాట్లాడుతూ వైద్య విద్య ప్రవేటికరణపై చేపడుతున్న కోటి సంతకాల ఉద్యమంలో భాగముగా ప్రస్తుతం చేపడుతున్న కార్యక్రమంకు మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రాపు సత్యనారాయణ మాస్టారు, గంట తాతబాబునాయుడు, మరడాన వెంకటనాయుడు, ముదిలి గౌరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఎన్ టి ఆర్ భరోసా ఫించన్ లు పంపిణీ

**– పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచ్ బొంతాడ మహేష్**
**– బివిపురంలో పింఛన్లు పంపిణీ చేసిన బొత్స జగదీష్**

**గరుగుబిల్లి, నవంబర్ 1, మేజర్‌న్యూస్:** పేదల ముఖంలో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయమని మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి, బురద వెంకటాపురం, శివ్వాం తదితర గ్రామాల్లో పేదల సేవలలో భాగముగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేష్ మాట్లాడుతూ పింఛన్లు పంపిణీ కేవలం సంక్షేమము మాత్రమే కాదని ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను వ్యక్తం చేస్తుందని తెలిపారు.



ప్రతి నెల ఒకటవ తేదీన పింఛ న్లను అందజేయడం జరుగుతుంద న్నారు. బురదవెంకటాపురం గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసిన మండల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ మాట్లాడుతూ ఒకటవ తేదీ ఆదివారం అయితే ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి కి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు బోను సత్యనారాయణ మాస్టారు, నగిరెడ్డి సింహా చలంనాయుడు, మండల జనసేన కన్వీనర్ బోను శివ తదితరులు పాల్గొన్నారు.